ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
స్టేట్ విజన్
STATE VISION
ఆదివారం 7-06-2026 పేజీలు : 16

## మర్పల్లిలో విషాదం..
### ఖాన్ హోటల్ భవనం స్లాబ్ కూలి నలుగురికి గాయాలు



4 పేజీలో...

### కోహెడ అంతర్జాతీయ సమీకృత ఫ్రూట్ మార్కెట్
# వ్యవసాయ రంగానికి కొత్త దిశ



- రైతుల ఆదాయ వృద్ధి, వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులే ప్రభుత్వ లక్ష్యం
- తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి
- కోహెడలో అంతర్జాతీయ సమీకృత ఫ్రూట్ మార్కెట్ నిర్మాణానికి శంకుస్థాపన

రంగారెడ్డి ప్రతినిధి, జూన్ 6 (విజన్ ఆంధ్ర ) : కోహెడ అంతర్జాతీయ సమీకృత ఫ్రూట్ మార్కెట్ తెలంగాణ వ్యవసాయ రంగానికి కొత్త దిశ కానుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం కోహెడలో అంతర్జాతీయ సమీకృత ఫ్రూట్ మార్కెట్ నిర్మాణానికి, ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్టార్ ఆఫీస్ కాంప్లెక్స్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసారు.

7 పేజీలో...

## దళిత క్రైస్తవులకు జరుగుతున్న అన్యాయంపై క్రైస్తవ పాస్టర్లు, నాయకుల ధ్వజం
భారతీయ షెడ్యూల్డ్ కులాలకు మత స్వేచ్ఛ సత్యమా? స్వప్నమా

6 పేజీలో...

## మూడు దశాబ్దాల నిరీక్షణ




- వడ్డిపేట చెక్ డ్యాం కల నెరవేరేనా?
- ఏజెన్సీ గిరిపుత్రుల సాగునీటి స్వప్నం.. ఆ 'భగీరథుడి'కే సాధ్యం!
- భారీ నీటిపారుదల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవ చూపేనా?
- హడావుడి సర్వేలతో కాలయాపన.. మూడు దశాబ్దాలుగా వెలుగుచూడని చెక్ డ్యాం
- గోదావరి ఉపనది నీరు వృథా.. పదివేల ఎకరాల పంట భూములకు దక్కని న్యాయం.
- ఛత్తీస్‌గఢ్ తో లొల్లి లేకుండా పూసుగుప్ప-బోయినపల్లి వద్ద నిర్మిస్తేనే శ్రేయస్కరం

9 పేజీలో...



### గంజాయి రహిత తొర్రూరు లక్ష్యంగా
## ప్రత్యేక చర్యలు
- గంజాయి టెస్ట్ కిట్లతో తనిఖీలు ముమ్మరం ఎస్సై. మహేందర్ రెడ్డి

3 పేజీలో...

# హనుమాన్ చాలీసా పారాయణం



దుద్యాల్, జూన్ 06(విజన్ ఆంధ్ర ):చిలుముల్ మైలరాం గ్రామ పరిధిలోని మామిడికుంట ఆంజనేయస్వామి దేవస్థానంలో గుడుమల్ కొత్తపల్లి మండలానికి  కి సంబంధించిన తహసీల్దార్ లు భాస్కర స్వామి జయరాములు శ్రీకాంత్ స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు అలాగే 19వ వారం హనుమాన్ చాలీసా పారాయణం కార్యక్రమాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు అలాగే ప్రతి గ్రామంలో శనివారం నాడు హనుమాన్ చాలీసా పారాయణాన్ని ప్రారంభించాలి అని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పూజారి రాఘవేంద్ర చారి హనుమంతు రామ్ చంద్రయ్య రమేష్ పకీరప్ప అనంతయ్య వేణుగోపాల్ అనిల్ కుమార్ శ్రీశైలం శ్రీనివాస్ సతీష్ సాయిలు, నర్సింలు శ్రీనివాస్ కిష్టయ్య పాల్గొనడం జరిగింది

## కాలనీల్లో డ్రైనేజీ మరమ్మత్తుల పనులు

ముధోల్:06జూన్:విజన్ ఆంధ్ర. ముధోల్  మండల కేంద్రంలోని ఆరవ వార్డులో ఉపసర్పంచ్ కోరి లావణ్య -సాయినాథ్ ఆధ్వర్యంలో శనివారం డ్రైనేజీ మరమ్మత్తు పనులను చేపట్టారు.గత కొన్ని రోజుల నుండి కాలనీలో డ్రైనేజీలు సరిగా లేకపోవడంతో రోడ్డుపై మురికి నీరు చేరుతుందని కాలనీవాసులు ఉపసర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఆమె సరైన డ్రైనేజీ లేకపోవడంతో రానున్న వర్షాకాలంలో ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పనులను యుద్ధ ప్రాతిపాదికగా చేపట్టినట్లు పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని పేర్కొన్నారు.

## అచ్చంపేట పట్టణ పరిశుభ్రత పై వార్డు సభ నిర్వహణ

అచ్చంపేట జూన్ 6  ( విజన్ ఆంధ్ర) : అచ్చంపేట పట్టణంలోని శనివారం మారుతి నగర్ 20. 12వ వార్డులో  స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ మురళి  ఆధ్వర్యంలో వార్డు సభ నిర్వహించడం జరిగింది . ఈ సభ ఉద్దేశం వార్డులో ఉన్న  పచ్చదనం -పరిశుభ్రత
నీటి సంరక్షణ -ఇంకుడు గుంతలు
వ్యర్థ నివారణ
మరియు వార్డులో ఉన్న సమస్యలపై ఈ వార్డు సభ నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ మురళి  కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఖాదర్ పాషా   20వ వార్డు మాజీ కౌన్సిలర్ రమేష్ రావు  12వ వార్డు మాజీ కౌన్సిలర్ ఖాజాబీ గారు 20వ వార్డు ఇన్చార్జి లక్ష్మణ్ బాబు  కో ఆప్షన్ నెంబర్ షమీం వార్డ్ ఆఫీసర్ గణేష్ కావ్య వార్డ్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# విద్యార్థుల ఆరోగ్య రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

## రిటైర్డ్ ఒకేషనల్ టీచర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు ఎడబోయిన శ్రీనివాస్ రెడ్డి



వేసవి సెలవులు ముగిసి పాఠశాలలు, హాస్టళ్లు, రెసిడెన్షియల్ విద్యాసంస్థలు తిరిగి ప్రారంభమవుతున్న నేపథ్యంలో విద్యార్థులకు పరిశుభ్రమైన, నాణ్యమైన, పోషకాహారం అందించేందుకు అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ఆహార కమిషన్ సూచించింది. జాతీయ ఆహార భద్రతా చట్టం--2013, పీఎం పోషణ (మధ్యాహ్న భోజన) నిబంధనలు--2015 అమలులో భాగంగా ఈ మార్గదర్శకాలు జారీ చేసింది.

కమిషన్ సూచనల ప్రకారం పాఠశాల వంటశాలలను పూర్తిగా శుభ్రపరచడం, తాగునీటి ట్యాంకులు మరియు ఫౌంటెన్లను బ్లీచింగ్ పౌడర్‌తో శుభ్రపరచిన తర్వాత మాత్రమే వినియోగించడం, వంట పాత్రలను వేడి నీటితో శుభ్రపరచి ఎండలో ఆరబెట్టడం అవసరం. అలాగే నిల్వలో ఉన్న ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించి, గడువు ముగిసిన లేదా పాడైన సరుకును తొలగించి కొత్త సరుకును వినియోగించాలని సూచించింది.

విద్యార్థులు ఉపయోగించే మరుగుదొడ్లు, వంటశాలలు, భోజనశాలలు మరియు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని, జిల్లాస్థాయి అధికారులు ప్రత్యేక పర్యవేక్షణతో విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవాలని కమిషన్ పేర్కొంది.

ఈ విద్యా సంవత్సరంలో జాతీయ ఆహార భద్రతా చట్టం--2013 మరియు పీఎం పోషణ పథకం సమర్థవంతంగా అమలయ్యేలా పై సూచనలను వెంటనే అమలు చేయాలని జిల్లా కలెక్టర్లు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులు, జిల్లా విద్యాశాఖ అధికారులు మరియు సంక్షేమ శాఖ అధికారులను తెలంగాణ రాష్ట్ర ఆహార కమిషన్ కోరింది.

# నకిలీ విత్తనాల అమ్మితే కఠిన చర్యలు

**- జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య**

**- విత్తన దుకాణాల ఆకస్మిక తనిఖీ**



ఏన్కూరు, జూన్ 6(విజన్ ఆంధ్ర): నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య హెచ్చరించారు. శనివారం ఏన్కూరులోని విత్తన షాపులను టాస్క్ ఫోర్స్ టీం ఆకస్మికంగా తనిఖీ చేసింది. విత్తన రిజిస్టర్లు, స్టాక్ బోర్డులను తనిఖీ చేశారు. నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకోబడతాయని చెప్పారు. అంతకముందు టీఎల్ పేట గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభకు డీఏఓ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు పలు కీలక సూచనలు చేశారు. రైతులు మొక్కజొన్న, వరి కోసిన తర్వాత పంట అవశేషాలను కాల్చకుండా భూమిలో కలియదున్ని నేలలో కార్బన శాతన్ని పెంచి నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిందిగా సూచించారు. ఇకపై పంట అవశేషాలను కాల్చితే రూ. 5 వేల నుండి రూ. 25 వేల వరకు జరిమానా కూడా విధించడం జరుగుతుందని చెప్పారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువ పడే అవకాశం ఉన్నందున రైతులు ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాల్సిందిగా కోరారు. కంది, పెసర, మినుములు, జొన్నలు వంటి పప్పు దినుసు పంటలు వేసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం ఉన్న వర్షాలకి రైతులు తొందరపడి పత్తి విత్తనాలు వేయకూడదని, నైరుతి ఋతుపవనాల వర్షం వచ్చి భూమి అదును చూసి మాత్రమే విత్తనాలు వేయాలని జూలై 15 వరకు పత్తి విత్తనాలు వేసుకోవచ్చని, తొందరపడి విత్తనాలు వేయవద్దని వివరించారు. యూరియా యాప్ ద్వారా బుక్ చేసుకుని తీసుకువాలన్నారు. నానో యూరియా, నానో డీఏపీ మందులను రైతులు విరివిగా వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పల్లి భాగ్యశ్రీ, మండల వ్యవసాయ అధికారి నరసింహారావు, వ్యవసాయ విస్తరణ అధికారులు అశోక్, సైదులు, రైతులు పాల్గొన్నారు.

## ఆలయాలలో ప్రత్యేక పూజలు

మందమర్రి,విజన్ ఆంధ్ర (జూన్ 6) : చెన్నూరు ఎమ్మెల్యే, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి – సరోజ దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆలయాలలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మందమర్రి పట్టణ అధ్యక్షుడు మంద తిరుమల్ రెడ్డి ఆధ్వర్యంలో పంచముఖి ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. అలాగే క్యాతన్ పల్లి పట్టణ అధ్యక్షుడు వోడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక అర్చన చేయించారు. అనంతరం తొమ్మిదో వార్డులోని షెడ్ అనాథశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# దొంగ సెలవులకు చెక్.. త్వరలో డిజిటల్ సర్వీస్ బుక్

**- ప్రతి ఉద్యోగికి యూజర్ ఐడీ, పాస్‌వర్డ్.. సెలవులు, లోన్లు, ఇంక్రిమెంట్లలో పారదర్శకతకు ప్రభుత్వం చర్యలులిలి**

**- డిజిఎఫ్ రాష్ట్ర నాయకుడు ఈ వెంకట్రాంలు**

అక్కన్నపేట, జూన్ 6 (విజన్ ఆంధ్ర) :  ప్రభుత్వ ఉద్యోగుల సర్వీస్ బుక్స్ నిర్వహణలో జరుగుతున్న అక్రమాలకు అడ్డుకట్ట వేయడానికి ప్రభుత్వం డిజిటల్ సర్వీస్ బుక్ వ్యవస్థను అమల్లోకి తీసుకురానుంది. రెండు నుంచి మూడు నెలల్లో ఈ విధానం అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని అధికార వర్గాలు వెల్లడించాయి.

ప్రస్తుతం ఉద్యోగుల సర్వీస్ బుక్స్‌ను భౌతిక రూపంలో నిర్వహిస్తున్నారు. ఉద్యోగంలో చేరినప్పటి నుంచి పదవీ విరమణ వరకు సెలవులు, ఇంక్రిమెంట్లు, ప్రత్యేక ఇంక్రిమెంట్లు, రుణాలు తదితర వివరాలను సంబంధిత అధికారులు నమోదు చేస్తున్నారు. ఈ ప్రక్రియలో అవకతవకలు, అక్రమాలకు అవకాశం ఉన్నట్లు ప్రభుత్వానికి ఫిర్యాదులు అందడంతో డిజిటల్ విధానాన్ని ప్రవేశపెట్టాలని నిర్ణయించింది.

కొంతమంది ఉద్యోగులు వినియోగించిన ఎర్న్ లీవ్స్, దీర్ఘకాలిక సెలవులు, చైల్డ్ కేర్ లీవ్స్ వంటి వివరాలను సర్వీస్ బుక్స్‌లో నమోదు చేయకుండా సంబంధిత అధికారులు, ట్రెజరీ అధికారులతో కుమ్మక్కవుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అలాగే ప్రభుత్వ రుణాల చెల్లింపుల విషయంలోనూ అక్రమాలు చోటుచేసుకున్నట్లు ఫిర్యాదులు వచ్చినట్లు సమాచారం.

డిజిటల్ సర్వీస్ బుక్ అమల్లోకి వచ్చిన తర్వాత ప్రతి ఉద్యోగికి ప్రత్యేక యూజర్ ఐడీ, పాస్‌వర్డ్ జారీ చేయనున్నారు. సెలవుల కోసం ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేయాల్సి ఉండగా, సంబంధిత అధికారులు కూడా ఆన్‌లైన్ ద్వారానే అనుమతులు ఇవ్వాల్సి ఉంటుంది. ఉద్యోగుల ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లు, రుణాలు, సెలవుల వివరాలు తదితర సమాచారం మొత్తం డిజిటల్ రూపంలో అందుబాటులో ఉండనుంది.

ఇప్పటికే సుమారు 85 శాతం మంది ఉద్యోగుల సర్వీస్ బుక్ వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసినట్లు తెలుస్తోంది. వాటి పరిశీలన అనంతరం వ్యవస్థను పూర్తిస్థాయిలో అమలు చేయనున్నారు.

ఈ సందర్భంగా డీటీఎఫ్ రాష్ట్ర నాయకుడు లిలిఈ వెంకట్రాములులిలి మాట్లాడుతూ, డిజిటల్ సర్వీస్ బుక్ అమలుతో ట్రెజరీ అధికారుల అక్రమాలకు చెక్ పడటమే కాకుండా ఉద్యోగుల సేవా రికార్డుల నిర్వహణలో పారదర్శకత పెరుగుతుందని అభిప్రాయపడ్డారు.

# నీట్ పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

నిజామాబాద్, జూన్ 06 :( విజన్ ఆంధ్ర) ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నీట్ పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు.

ఈ నెల 21న జరుగనున్న నీట్ (యూజీ)–2026 పునఃపరీక్ష నిర్వహణకు సంబంధించి ఢిల్లీ నుంచి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ తెలంగాణ ఇన్చార్జి అభిషేక్ సింగ్, హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నీట్ పరీక్ష దేశ వ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న అత్యంత కీలకమైన పరీక్ష అని పేర్కొన్నారు. గతంలో చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో, ఈసారి నీట్ పరీక్ష నిర్వహణలో గోప్యత, భద్రత, పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రశ్నపత్రాల రవాణా, భద్రపరిచే ప్రక్రియ, పరీక్షా కేంద్రాల నిర్వహణ తదితర అంశాల్లో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 2.95 లక్షల మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని, 208 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల్లో ఎక్కువ సంఖ్యలో కేంద్రాలు ఉన్నందున ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ ధృవీకరణ పరికరాలు, విద్యుత్, తాగునీరు, వైద్య సదుపాయాలు తదితర ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. అభ్యర్థుల గుర్తింపు ప్రక్రియను కట్టుదిట్టంగా అమలు చేయడంతో పాటు పరీక్షా కేంద్రాల వద్ద శాంతిభద్రతల పరిరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

అనంతరం రబీలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సీ.ఎస్ సమీక్ష జరిపారు. నిజామాబాద్ తదితర జిల్లాల్లో ధాన్యం సేకరణ పూర్తయిందని, మిగిలిన జిల్లాల్లో కూడా రెండు రోజుల్లో పూర్తి చేయాల్సిందిగా సిఎస్ ఆదేశించారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు ఈ నెల 9న హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ లో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆర్టీసీ అద్దె బస్సులను పంపిణీ చేయడం జరుగుతుందని, అన్ని జిల్లాల నుంచి ఈ కార్యక్రమంలో సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొనేలా చూడాలన్నారు. మహిళా సంఘాల సభ్యుల ద్వారా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫార్మ్స్ త్వరగా కుట్టించి ఇచ్చేలా చూడాలని సూచించారు. ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత శాఖల జిల్లా అధికారులతో కలిసి వీసీ లో పాల్గొన్న కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, నీట్ పరీక్షను జిల్లాలో సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులందరూ సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ నెల 9న మహిళా సంఘాలకు హైదరాబాదులో జరిగే బస్సుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా నుంచి బయలుదేరే సభ్యులకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ భుజంగరావు, డిఆర్డిఓ సాయన్న, డీఎవో వీరస్వామి, పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీఎం ప్రవీణ్, జిల్లా సహకార శాఖ అధికారి శ్రీనివాస్, నీట్ పరీక్ష కేంద్రాల నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి రహిత తొర్రూరు లక్ష్యంగా ప్రత్యేక చర్యలు



## గంజాయి టెస్ట్ కిట్లతో తనిఖీలు ముమ్మరం ఎస్సై. మహేందర్ రెడ్డి

తొర్రూరు జూన్ 06(విజన్ ఆంధ్ర) తొర్రూరు మండలాన్ని గంజాయి రహిత ప్రాంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శబరిష్ ఆదేశాల మేరకుగంజాయి,వినియోగాన్ని గుర్తించేందుకు ప్రత్యేక గంజాయి టెస్ట్ కిట్లను అందుబాటులోకితీసుకొచ్చినట్లు తొర్రూరుఎస్సై.మహేందర్ రెడ్డి తెలిపారు.ఈసందర్భంగా తొర్రూరు పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గంజాయి సేవించిన వ్యక్తులను గుర్తించేందుకు ఈ టెస్ట్ కిట్లు ఉపయోగపడతాయని, గంజాయి వినియోగించిన ఆనవాళ్లను సుదీర్ఘ కాలం వరకు గుర్తించే సామర్థ్యం వీటికిఉందన్నారు.ముఖ్యంగా తొర్రూరు ప్రాంతంలోగంజాయి వినియోగం జరుగుతున్నట్లు అనుమానిస్తున్న ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లుతెలిపారు.ప్రతిరోజూ తనిఖీలు కొనసాగుతాయని, పరీక్షల్లో గంజాయి వినియోగం నిర్ధారణఅయితేపరిస్థితులను బట్టికౌన్సిలింగ్,నిర్వహించడం లేదా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు.యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, గంజాయి వినియోగం వ్యక్తి గత ఆరోగ్యంతో పాటు కుటుంబాల భవిష్యత్తుపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని హెచ్చరించారు. సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు.అదేవిధంగా యువత రహదారి భద్రతాని యమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వాహనాలు నడిపే సమయంలో డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండటంతో పాటు హెల్మెట్ ధరించడం ద్వారా తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడాలని విజ్ఞప్తి చేశారు.తొర్రూరు మండలం మరియు పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారించి గంజాయి నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తున్నామని, ప్రజల సహకారంతో తొర్రూరును పూర్తిస్థాయి గంజాయి రహిత ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని ఎస్సై మహేందర్ రెడ్డి తెలిపారు.

# భీమేశ్వర స్వామి కృపతో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు కలగాలి

## గాజులరామారంలోని శ్రీ భీమేశ్వర స్వామి దేవాలయ ప్రథమ వార్షికోత్సవంలో డీసీసీ ఉపాధ్యక్షుడు కూన శ్రీనివాస్ గౌడ్

## ఘనంగా నిర్వహించిన ఉత్సవాలకు ఆలయ కమిటీ సభ్యులకు అభినందనలు

కుత్బుల్లాపూర్, జూన్ 6 (విజన్ ఆంధ్ర):కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని గాజులరామారం బాలాజీ లేఅవుట్‌లో ఉన్న శ్రీ భీమేశ్వర స్వామి దేవాలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో మేడ్చల్––మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) ఉపాధ్యక్షుడు కూన శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆలయానికి విచ్చేసిన కూన శ్రీనివాస్ గౌడ్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులతో కలిసి తీర్థప్రసాదాలు స్వీకరించి ఆలయ వార్షికోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "శ్రీ భీమేశ్వర స్వామి వారి ఆశీస్సులు, కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబానికి సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి సమృద్ధిగా ప్రసాదించాలని కోరుకుంటున్నాను" అన్నారు. అలాగే దేవాలయ ప్రథమ వార్షికోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు కూన శ్రీనివాస్ గౌడ్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బుచ్చిరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అంజన్న, శ్రీనివాస్, వెంకట్ కుమార్, వేణు, బాలాజీ, రామకృష్ణ, చైతన్యతో పాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# హిందూ సమ్మేళనని విజయవంతం చేయండి

దుద్యాల్, జూన్ 6(విజన్ ఆంధ్ర ):పోలేపల్లి గ్రామంలో 7 జూన్ 2026 ఆదివారం సాయంత్రం 6 గంటలకు హిందూ సమ్మేళనం కార్యక్రమాని మనమంతా హిందువులం హిందూ ధర్మం అనాదిగా ఈ పుణ్య భూమి లోని ప్రజల జీవ నాడి ఇది సనాతనం ప్రతి ప్రాణి లోను ఆ పరమాత్మ దివ్యత్వాన్ని చూడడమే మన ధర్మం నేడు మన దేశానికి, ప్రపంచానికి మన ధర్మమే దిక్సూచి గా కనబడుతున్న తరుణం లో మనమంతా సోదర భావం తో తర తమ భేదాలను ప్రక్కనపెట్టి ఒకేతాటిపైకి వద్దాం హిందువుల సంఘటిత శక్తి ద్వారానే దేశానికి వైభవ స్థితి వస్తుంది. అదే మన సంస్కృతికి మన ధర్మానికి శ్రీ రామ రక్ష అదే ప్రపంచ శాంతికి పునాది కాబట్టి హిందూ బంధువులందరూ ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రభాకర్ గారు జిల్లా కార్యవాహ స్వామీజీవక్త కృష్ణ స్వామి పాల్గొంటారు ఈ కార్యక్రమానికి వచ్చి విజయం చేయాలని తెలియజేశారు

# అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి సంక్షేమ పథకాలను అందించటమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం ఎమ్మెల్యే జీఎస్సార్..

భూపాలపల్లి జిల్లాకొత్తపల్లి గోరి మండలం, జూన్ 6, (విజన్ ఆంధ్ర ):ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కొత్తపల్లి గోరి మండలం లోని విజయ్య పల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ గ్రామసభల ప్రధాన ఉద్దేశ్యం గ్రామాల సమస్యలను గుర్తించి,మౌలిక సదుపాయాలు, తాగునీరు,పారిశుధ్యం,విద్యుత్ తదితర అంశాలపై ప్రజల అభిప్రాయాలను సేకరించడం అని తెలిపారు. అలాగే పెన్షన్లు, రేషన్ కార్డులు, రైతు సంక్షేమ పథకాలు సహా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందుతున్నాయో లేదో గ్రామస్థులు పరిశీలించాలని సూచించారు. గ్రామ స్థాయి నుంచే సమగ్ర అభివృద్ధి ప్రణాళికలను రూపొందించి, ప్రజల అవసరాలకు అనుగుణంగా చర్యలు చేపట్టి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

చిన్నకోడెపాక –– ప్రగతి సింగారం బస్సు సర్వీసును ప్రారంభించిన ఎమ్మెల్యే జి.ఎస్.ఆర్...



భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పరకాల డిపోకు చెందిన ఆర్.టి.సి బస్సును చిన్నకోడెపాక నుండి ప్రగతి సింగారం వయా కొప్పుల,వసంతపూర్ మీదుగా నడిచే కొత్త బస్సు సర్వీసును డిపో మేనేజర్‌తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు.ఎమ్మెల్యే బస్ లో కొంత దూరం టికెట్ తీసుకొని ప్రయాణం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.చిన్నకోడెపాక, కొప్పుల, వసంతపూర్, ప్రగతి సింగారం గ్రామాల ప్రజలు చాలా కాలంగా బస్సు సౌకర్యం కోసం ఎదురుచూస్తున్నారని,వారి విజ్ఞప్తి మేరకు ఈ బస్సు సర్వీసును అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ బస్సు సర్వీసు ప్రారంభం ద్వారా విద్యార్థులు,ఉద్యోగులు, రైతులు, వ్యాపారులు మరియు సాధారణ ప్రయాణికులకు రవాణా సౌకర్యం మరింత సులభతరం అవుతుందని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రోడ్లు, తాగునీరు, విద్యుత్‌తో పాటు రవాణా సదుపాయాలు కూడా కీలకమని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సాదు సుమలత నాయకులు సుదనబోయిన ఓం ప్రకాష్ తోకల సురేందర్ రెడ్డి మొట్ల కిరణ్ ముడతనపల్లి శంకరయ్య పంగ నాగపురి శ్రీధర్ తోట రఘు అయిలయ్య బండారి దేవేందర్ ప్రజాప్రతినిధులు,ఆర్.టి.సి అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు,గ్రామ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## గ్రామ సభలో ప్రకటించిన విధంగా పరిహారం చెల్లించాలి

కారేపల్లి,జూన్ 6(విజన్ ఆంధ్ర) : మండల కేంద్రమైన కారేపల్లి లో రైల్వే డమ్మింగ్లో భూములు కోల్పోతున్న వారందరికీ గ్రామసభలు ప్రకటించిన విధంగా పరిహారాన్ని చెల్లించాలని నిర్వాసిత బాధితులు సాదిక్ అలీ – రాహద్ బేగం దంపతులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గల తమ నివాసంలో శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ డోర్నకల్– భద్రాచలం రోడ్డు రైలు మార్గంలో రెండవ లైన్ నిర్మించుటకు రైల్వే అధికారులు భూమిని సేకరించడం జరిగిందన్నారు. అందులో భాగంగా కారేపల్లి గ్రామంలోగల గ్రామ కంఠంలో ఉన్న 16 మంది ఇండస్థలాలను కోల్పోతున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయమై సంబంధిత అధికారులు కారేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సభను ఏర్పాటు చేసి ప్రస్తుతం మార్కెట్ ప్రకారం పరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం అధికారులు వ్యవసాయ భూమిగా పరిగణించి తక్కువ రేటును కల్పించే ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆరోపించారు. ఈ విషయమై ఇప్పటికే ఉన్నత అధికారులను కలిసి వివరించినట్లు చెప్పారు. గ్రామ సభలో ప్రకటించిన విధంగా నిర్వాసితులందరికీ పరిహారం చెల్లించాలని లేనిపక్షంలో ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు

## సిద్ధంశెట్టి లక్ష్మణరావుకు సన్మానం

మంగపేట విజన్ ఆంధ్ర జూన్ 06 : ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు సిద్ధంశెట్టి లక్ష్మణరావు కి తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ విభాగం వైస్ చైర్మన్ అయినందుకు కమలాపురం బిఆర్ఎస్ పార్టీ నాయకులు లక్ష్మణరావు కి శుభాకాంక్షలు తెలియజేసి రాబోయే రోజుల్లో ఆర్యవైశ్య సంఘంలో మరిన్ని పదవులు అలంకరించి సంఘానికి సేవ చేయాలని కోరుకొని శాలువా కప్పి సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో కమలాపురం బిఆర్ఎస్ పార్టీ నాయకులు తుక్కని శ్రీనివాస్ ఎండి కుర్బాన్ అలీ పబ్బోజు సత్యనారాయణ చారి నల్లూరి పద్మారావు చికుర్తి సుధాకర్ యాదాండ్ల రాజయ్య గుడిసేవ నాగేశ్వరరావు డిజె రాజేష్ తాడేల ధర్మ గంగుల శ్రీనివాస్ జాంగిర్ డాక్టర్ బట్టు శ్రీను బండారి లింగమూర్తి బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## యానాం మంత్రి మల్లాడి కృష్ణారావుకు జన్మదిన శుభాకాంక్షలు

**హైదరాబాద్‌లో జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బీజేపీ నాయకులు**

**జ్ఞాపిక అందజేసి శుభాకాంక్షలు తెలిపిన మిత్రబృందం**



కుత్బుల్లాపూర్, జూన్ 6 (విజన్ ఆంధ్ర): పాండిచ్చేరి కేంద్ర పాలిత ప్రాంతంలోని యానాం నియోజకవర్గం నుంచి వరుసగా ఆరవసారి శాసనసభ్యుడిగా, నాలుగోసారి మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన యానాం మంత్రి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సెల్ కో–కన్వీనర్ రావుల శేషగిరి రావు ఆధ్వర్యంలో డొక్కడి భాస్కరరావు, చౌదరి, సుశీల్, శంకర్, రాజేష్ తదితరులు తమ మిత్రబృందంతో కలిసి మంత్రి మల్లాడి కృష్ణారావు నివాసానికి వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రి ప్రజాసేవా కార్యక్రమాలు, యానాం అభివృద్ధికి అందిస్తున్న సేవలను కొనియాడిన వారు, ఆయన మరింత కాలం ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. అనంతరం మిత్రబృందం తరఫున మల్లాడి కృష్ణారావుకు జ్ఞాపికను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మల్లాడి కృష్ణారావు శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేసి, ప్రజల ఆశయాలకు అనుగుణంగా మరింత సమర్థవంతంగా పనిచేస్తానని పేర్కొన్నారు. జన్మదిన వేడుకలు ఆత్మీయ వాతావరణంలో జరిగాయి.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

**- గిద్దెవారి గూడెంలో ప్రజాపాలనపై సమీక్ష సమావేశం**

**- మాట్లాడుతున్న స్పెషల్ ఆఫీసర్ చందన్ కుమార్**



కారేపల్లి,జూన్ 06 (విజన్ ఆంధ్ర) ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక (99 రోజుల)లో భాగంగా గిద్దె వారి గూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో సింగరేణి మండలం ప్రత్యేక అధికారి చందన్ కుమార్ పాల్గొని ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాల గురించి చర్చించారు. ప్రభుత్వము చేపడుతున్న ఇందిరమ్మ ఇల్లు పెన్షన్లు తెల్ల రేషన్ కార్డులపై వస్తున్న సన్నబియ్యం వంటి తదితర పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వర్షాకాలంలో వచ్చు వ్యాధుల పట్ల జాగ్రత్త వహించాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఎన్నడు లేని విధంగా పలు అభివృద్ధి కార్యక్రమాలతోపాటు వచ్చదనం పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ప్రజలకు అధిక మొత్తంలో లబ్ది చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ వెంకటేశ్వర్లు,ఎంపీడీవో మల్లెల రవీంద్ర ప్రసాద్,గ్రామపంచాయతీ సర్పంచ్ ఈసాల వెంకటేశ్వర్లు,ఉప సర్పంచ్ దేగల భాగ్యలక్ష్మి ఉపేందర్,వ్యవసాయ అధికారి అశోక్ కుమార్, కార్యదర్శి రమేష్,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నరేందరావ్,ఇరిగేషన్ ఏఈ నాగయ్య,వ్యవసాయ విస్తరణ అధికారులు సివిల్ సప్లై ఆర్ఐ వీరయ్య,డీలర్ల సంఘం అధ్యక్షులు బద్రునాయక్,అధికారులు పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు..



లికుకునూరుపల్లి, జూన్ 07 , విజన్ ఆంధ్ర :ప్రభుత్వం చేపట్టిన బడి బాట కార్యక్రమంలో భాగంగా కొండపాక బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సముద్రాల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందన్నారు. మధ్యాహ్న భోజనంతో పాటు ఈ విద్యా సంవత్సరం నుండి ఉదయం అల్పాహారం అందించే ఏర్పాట్లు ప్రభుత్వం చేసిందన్నారు. కాబట్టి ప్రజలందరు ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం కృషి చేయాలనీ ఆయన విజ్ఞప్తి చేశారు. ఇంటింటికి తిరుగుతూ వారు ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మర్పల్లిలో విషాదం.. ఖాన్ హోటల్ భవనం స్లాబ్ కూలి నలుగురికి గాయాలు

**– బాధితులను పరామర్శించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**

**- మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులకు, వైద్యులకు ఆదేశాలు**

మర్పల్లి, జూన్ 6 (విజన్ ఆంధ్ర) : వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రంలో శనివారం విషాదకర ఘటన చోటుచేసుకుంది. మండల కేంద్రంలోని ఎస్సీ కార్పొరేషన్ దుకాణ సముదాయంలో నిర్వహిస్తున్న ఖాన్ హోటల్ ఉదయం 11 గంటల సమయంలో భవనం స్లాబ్ ఒక్కసారిగా కుప్పకూలడంతో హోటల్‌లో ఉన్న పలువురు వ్యక్తులు శిథిలాల కింద చిక్కుకుపోయారు. ఈ ఘటనతో మర్పల్లి మండల కేంద్రంలో ఒక్కసారిగా ఆందోళనకర వాతావరణం నెలకొంది. స్లాబ్ కూలిన వెంటనే పెద్ద శబ్దం రావడంతో స్థానిక వ్యాపారులు, ప్రజలు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. సమాచారం అందుకున్న పోలీసులు, స్థానిక అధికారులు ప్రజాప్రతినిధులు కూడా వెంటనే అక్కడికి చేరుకుని సహాయక కార్యక్రమాలను చేపట్టారు. శిథిలాల కింద చిక్కుకున్న నలుగురిని బయటకు తీసేందుకు పోలీసులు స్థానికులు తీవ్రంగా శ్రమించారు. స్థానికుల సహకారంతో ఇద్దరిని సురక్షితంగా బయటకు తీసి ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం సంగారెడ్డి ఆసుపత్రికి తరలించారు. మిగిలిన ఇద్దరు బాధితుల కు కాళ్ళు విరిగాయి వారికి వైద్య సేవలు అందించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ప్రమాద ఘటన విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ వెంటనే స్పందించారు. ప్రమాదానికి సంబంధించిన వివరాలను జిల్లా అధికారులను అడిగి తెలుసుకున్నారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే బాధితులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సంగారెడ్డి ఆసుపత్రికి చేరుకుని చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని స్వయంగా అడిగి తెలుసుకోవడంతో పాటు వైద్యులతో మాట్లాడి చికిత్స వివరాలను తెలుసుకున్నారు. బాధితులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని, అవసరమైతే ప్రత్యేక వైద్య నిపుణుల సేవలు కూడా వినియోగించాలని వైద్య అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ, ప్రమాదంలో గాయపడిన వారందరికీ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. బాధిత కుటుంబాలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రమాదానికి గల కారణాలను పూర్తిగా విచారించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

## దివ్యాంగులందరికీ తక్షణమే పెన్షన్లు ఇవ్వాలి

### - దేవా గ్రూపు ములుగు జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్



మంగపేట విజన్ ఆంధ్ర జూన్ 06 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దివ్యాంగులకు ఇస్తున్నటువంటి పెన్షన్ అర్హులైన వికలాంగులకు ఇవ్వాలని డిఫరెంట్లీ ఏబుల్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగపేట మండలంలో ప్రతి గ్రామంలో దివ్యాంగులు వికలాంగులు అనేక ఇబ్బందులతో బాధపడుతూ తమ జీవనం కొనసాగిస్తూ జీవిస్తున్నారు కానీ వారికి డిజేబుల్డ్ పర్సంటేజ్ 40% శాతం పైబడి ఉన్నా కూడా అధికారులు వారికి పెన్షన్ మంజూరు కావడం లేదని మొరపెట్టుకుంటున్నారు ఇదేమిటి అని అధికారులను అడిగితే పై స్థాయి నుండి కింది స్థాయికి కింది స్థాయిని నుండి పై స్థాయికి వెళ్ళమని తప్పించుకుంటున్నారు టెక్నికల్ ప్రాబ్లం అని అధికారులు తప్పించుకుంటున్నారు ఈ సమస్యను సామాన్య దివ్యాంగులు సాధించుకోకపోతున్నారు . కావున దయచేసి పై సమస్యను పూర్తిగా మండల అధికారులు పరిశీలింప చేసి దివ్యాంగులందరికీ పెన్షన్ వచ్చే విధంగా న్యాయం చేయాలని అధికారులను గడ్డం శ్రీనివాస్ కోరారు.

## ఎరువుల ధరలపై కఠిన హెచ్చరిక

**- అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్సుల రద్దు తప్పదన్న వ్యవసాయ శాఖ**

**- నిబంధనలు ఉల్లంఘించిన డీలర్లకు షోకాజ్ నోటీసులు**

**- రైతులకు ఎమ్మార్పీకే ఎరువులు విక్రయించాలని స్పష్టమైన ఆదేశాలు**

పెద్ద శంకరంపేట్: జూన్ 6: విజన్ ఆంధ్ర: వ్యవసాయ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో మండలంలోని ఎరువుల డీలర్లతో వ్యవసాయ శాఖ ప్రత్యేక సమావేశం నిర్వహించింది. రైతులకు ఎరువులను నిర్ణీత ధరలకే విక్రయించాలని, అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి నాగం కృష్ణ హెచ్చరించారు.
ఎరువులను ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలకు విక్రయించినట్లు గుర్తించిన డీలర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు వారి లైసెన్సులను రద్దు చేసే చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. ఇందులో భాగంగా కొంతమంది డీలర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేసి, వారి వివరణ తీసుకున్న అనంతరం తదుపరి చర్యలు ఉంటాయని తెలిపారు.
రైతులను ఇబ్బందులకు గురిచేసే విధంగా ధరల్లో హెచ్చుతగ్గులు చేస్తూ ఎరువుల విక్రయాలుజరిపితే లైసెన్సు రద్దుతో పాటు క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు.ఎరువుల కొనుగోలు సమయంలో రైతులకు ఏవైనా అనుమానాలు ఉంటే వెంటనే వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు. రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమాలను గ్రామ గ్రామాన నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి నాగం కృష్ణతో పాటు ఏఈవోలు వినీత్, అఖిల్, మండలంలోని ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ జిల్లా మైనార్టీ అధ్యక్ష పదవి రేసులో ఎస్కే గౌసుద్దీన్

కారేపల్లి,జూన్ 7 (విజన్ ఆంధ్ర) ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గంలోని సింగరేణి మండలానికి చెందిన ఎస్కే గౌసుద్దీన్ బీఆర్ఎస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్ష పదవి రేసులో ఉన్నట్లు ప్రచారం జోరుగా జరుగుతుంది.తెలంగాణ ఉద్యమ కాలం నుంచి పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ,పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు,తారక రామారావు,హరీష్ రావు ఖమ్మం జిల్లాకు వచ్చిన పలు సందర్భాల్లో ఉద్యమ కార్యక్రమాల్లో భాగస్వామ్యమయ్యారని, అలాగే వైరా ప్రాంతంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజాసేవకుడిగా గుర్తింపు పొందిన గౌసుద్దీన్‌కు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అండదండలు కూడా ఉండడం,వైరా ప్రాంతానికి చెందిన మదన్‌లాల్ కుటుంబంతో సన్నిహిత సంబంధాలు ఉండడంతో అనుచరులు అంచనాలు పెరిగాయి.పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న గౌసుద్దీన్‌ను బీఆర్ఎస్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడిగా నియమించాలని ఆయన అభిమానులు, మద్దతుదారులు పార్టీ అధిష్ఠానాన్ని కోరుతున్నట్లు వినికిడి.ప్రజల్లో నిరంతరం ఉ ంటూ పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్న నాయకుడికి ఈ పదవి ఇవ్వడం ద్వారా మైనార్టీ వర్గాల్లో పార్టీ మరింత బలోపేతం అవుతుందని వారు అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తున్నారు.



## ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు చేయాలి..

### - మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలి

కుకునూరుపల్లి, జూన్ 07,విజన్ ఆంధ్ర : గ్రామ పంచాయతీ సిబ్బందికి ఒకటవ తేదీన జీతాలు చెల్లిస్తామని, ప్రతి నెల వేతనాలను ఇస్తామని చెప్పిన హామీలను వెంటనే అమలు జరపాలని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ఁడ వర్కర్స్ యూనియన్ (సిఐటీయు) మండలం అధ్యక్షుడు భోగి సాయి కూమార్, ఉపాధ్యక్షుడు దెబ్బెట నాగరాజు, కోశాధికారి ఏలేశ్వరం రవీందర్ లు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా పంచాయతీ సిబ్బంది అందరినీ పర్మినెంట్ చేసి కనీస వేతనం అమలు చేయాలని ప్రభుత్వం చెల్లిస్తున్న వేతనాలు గ్రీన్ ఛానల్ ద్వారా కార్మికుల అకౌంట్లో జమ చేయాలని డిమాండ్ చేశారు.కనీస వేతనం రూ. 26,000లు ఇవ్వాలన్నారు. జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని 60 సంవత్సరాలు పైబడిన, అనారోగ్యం పాలైన, సహజ, ప్రమాదవశాత్తు మరణించిన ఇతర కారణాలవల్ల పనిచేయలేని కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు పని కల్పించాలని కోరారు. గ్రామాలలో పనిచేస్తున్న ప్రతి గ్రామపంచాయతీ కార్మికునికి ప్రభుత్వమే గుర్తింపు కార్డులు, సబ్బులు నూనెలు శానిటేషన్ ఇతర సామాగ్రిని ఇవ్వాలని, ఈఎస్ఐ,పిఎఫ్,బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా సమ్మె కూడా వెనకాడబోమని హెచ్చరించారు.

## కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం

**-- గిద్దెవారి గూడెంలో ప్రజాపాలనపై సమీక్ష సమావేశం**

**-- మాట్లాడుతున్న స్పెషల్ ఆఫీసర్ చందన్ కుమార్**

కారేపల్లి,జూన్ 06 (విజన్ ఆంధ్ర) ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక (99 రోజుల)లో భాగంగా గిద్దె వారి గూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో సింగరేణి మండలం ప్రత్యేక అధికారి చందన్ కుమార్ పాల్గొని ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాల గురించి చర్చించారు.ప్రభుత్వము చేపడుతున్న ఇందిరమ్మ ఇల్లు పెన్షన్లు తెల్ల రేషన్ కార్డులపై వస్తున్న సన్నబియ్యం వంటి తదితర పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.వర్షాకాలంలో వచ్చు వ్యాధుల పట్ల జాగ్రత్త వహించాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ఎన్నడు లేని విధంగా పలు అభివృద్ధి కార్యక్రమాలతోపాటు వచ్చదనం పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ప్రజలకు అధిక మొత్తంలో లబ్ధి చేకూరుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ వెంకటేశ్వర్లు,ఎంపీడీవో మల్లెల రవీంద్ర ప్రసాద్,గ్రామపంచాయతీ సర్పంచ్ వీసాల వెంకటేశ్వర్లు,ఉప సర్పంచ్ దేగల భాగ్యలక్ష్మి ఉపేందర్,వ్యవసాయ అధికారి అశోక్ కుమార్, కార్యదర్శి రమేష్,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నరేందరావ్,ఇరిగేషన్ ఏఈ నాగయ్య,వ్యవసాయ విస్తరణ అధికారులు సివిల్ సప్లై ఆర్ఐ వీరయ్య,డీలర్ల సంఘం అధ్యక్షులు బద్యానాయక్, అధికారులు పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధ కలాన్‌లో 'క్షేత్ బచావో అభియాన్' అవగాహన సదస్సు

### మట్టి పరీక్ష ఆధారిత ఎరువుల వాడకంపై రైతులకు సూచనలు

బెల్లంపల్లి జూన్ 6 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి మండలం బుద్ధ కలాన్ గ్రామంలో శనివారం క్షేత్ బచావో అభియాన్ లో భాగంగా బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డా. ఉల్లంగుల స్రవంతి, మాట్లాడుతూ సమతుల్య ఎరువుల వినియోగం ద్వారా పంట ఉత్పాదకత పెరుగుతుందని, నేల సారాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. మట్టి పరీక్ష ఆధారంగా ఎరువులు వాడితే పెట్టుబడి ఖర్చులు తగ్గి స్థిరమైన పంట దిగుబడులు సాధ్యమవుతాయని రైతులకు సూచించారు.
వ్యవసాయ అధికారి ఎ. ప్రేమ్ కుమార్ మాట్లాడుతు
అధిక ఎరువుల వాడకం వల్ల నేల ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా పర్యావరణంపై ప్రతికూల ప్రభావం పడుతుందని హెచ్చరించారు.



సేంద్రియ, రసాయన ఎరువుల సమతుల్య వినియోగంపై కూడా అవగాహన కల్పించారు.
వ్యవసాయ నిపుణులు రైతులకు సాంకేతిక సూచనలు అందించారు.
ఈకార్యక్రమంలో తాళ్ల గురిజాల ఎసై రామకృష్ణ,గ్రామ సర్పంచ్ దాడి నగేష్, ఉప సర్పంచ్ బత్తపురి అనసూయ, వార్డు సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు



ముదిగొండ మండలం వెంకటాపురంలో జరిగే

## వ్యవసాయ కార్మిక సంఘం మహాసభలను విజయవంతం చేయండి

వ్యవసాయ కార్మిక సంఘం మదిర డివిజన్ అధ్యక్షులు బంధం శ్రీనివాసరావు,

బోనకల్, జూన్ 06 (విజన్ ఆంధ్ర) : బోనకల్ మండల కేంద్రంలోని వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట భవనము నందు శనివారం బోనకల్ మండల వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశం తెల్లాకుల శ్రీనివాసరావు, అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం మదిర డివిజన్ అధ్యక్షులు బంధం శ్రీనివాసరావు, మాట్లాడుతూ. ఈనెల 10వ తారీకు ముదిగొండ మండలం వెంకటాపురంలో జరిగే జిల్లా మహాసభకు బోనకల్ మండలం వివిధ గ్రామాల నుండి వ్యవసాయ కార్మికులను ఈ మహాసభకు తరలించాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో గత మూడు సంవత్సరాల నుండి చేసిన వివిధ పోరాటాలు పై సమీక్ష జరగబోయే మూడు సంవత్సరాలకు మన కర్తవ్యాలు చర్చించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బంధం రాజ్యం, మండల ఉపాధ్యక్షులు కొండా నాగేశ్వరరావు, మండల కమిటీ సభ్యులు ఉప్పర శ్రీను, చేపూరి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ బాబు, కొంగర భూషయ్య, బోయినపల్లి గురవయ్య, చింతల నాగేశ్వరరావు, యేసుపోగు బాబు, కొమ్మినేని పురుషోత్తం తదితరులు హాజరయ్యారు.

## బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్యను కలిసిన గజ్వేల్ బీసీ నేతలు

గజ్వేల్, 06 జూన్ 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన బీసీ సంఘం నాయకులు ఎర్రం ప్రసాద్, తటోజి ప్రసాద్ చారి శనివారం హైదరాబాద్‌లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్యను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా బీసీ నేత వారు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా బీసీ కులాల హక్కుల కోసం, వారి సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతున్న ఆర్.కృష్ణయ్య సేవలు ఎంతో అభినందనీయమని కొనియాడారు. గజ్వేల్ నియోజకవర్గంలో రాబోయే రోజుల్లో బీసీలకు మరింత అండగా ఉండేందుకు, వారి సమస్యల సాధనకై ఒక భారీ కార్యక్రమాన్ని నిర్వహించేలా కార్యాచరణ రూపొందించాలని, ఈ మేరకు గజ్వేల్‌కు విచ్చేయాలని ఆర్.కృష్ణయ్యతో చర్చించినట్లు వారు తెలిపారు.

## పట్టణ ప్రగతి కొన్ని ప్రాంతాలకే పరిమితమైంది

### - కంట కాలనీ వాసుల ఆవేదన

ఆసిఫాబాద్. జూన్. 6(విజన్ ఆంధ్ర) కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయానికి ఎదురుగా ఉన్న కంట కాలనీలో నెలల తరబడి పారిశుధ్య సమస్యలు కొనసాగుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణ ప్రగతి కార్యక్రమాలు కొన్ని ప్రాంతాలకే పరిమితమై, కంట కాలనీ వంటి ప్రాంతాలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని ఆరోపిస్తున్నారు. కాలనీలో డ్రైనేజీల పూడికతీత పనులు చేపట్టకపోవడంతో మురుగునీరు నిల్వ ఉండి దుర్వాసనలు వెదజల్లుతున్నాయి. దోమల బెడద పెరిగి ప్రజలు అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. అంతేకాకుండా ఇంటింటి చెత్త సేకరణ కోసం వచ్చే చెత్త బండి కూడా సక్రమంగా రావడం లేదని స్థానికులు చెబుతున్నారు.

ఈ విషయమై పలుమార్లు మున్సిపల్ అధికారులకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన లేకపోవడం బాధాకరమని కాలనీ ప్రజలు పేర్కొంటున్నారు. మున్సిపల్ కార్యాలయానికి ఎదురుగా ఉన్న కాలనీకే ఈ పరిస్థితి ఉంటే మిగతా ప్రాంతాల పరిస్థితి ఎలా ఉ ంటుందో అర్థం చేసుకోవచ్చని వారు అంటున్నారు.

ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి కంట కాలనీలో డ్రైనేజీల పూడికతీత, చెత్త సేకరణ, పారిశుధ్య నిర్వహణ వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని, పట్టణ ప్రగతి కార్యక్రమాలను అన్ని వార్డుల్లో సమానంగా అమలు చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు.



## గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అవసరం

### - సర్పంచ్ వెంకటేష్

బెల్లంపల్లి జూన్ 6 విజన్ ఆంధ్ర కాసిపేట మండలం తాటిగూడ గ్రామపంచాయతీలో మన గ్రామం - మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా శనివారం నిర్వహించిన సమావేశంలో గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం ప్రజలు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని తాటిగూడ గ్రామ సర్పంచ్ మడావి వెంకటేష్ అన్నారు.

ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన ఈ గ్రామసభకు పీఆర్ జేఈ జగన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వర్షాకాల సన్నద్ధత, సురక్షిత త్రాగునీరు, వ్యర్థాల నిర్వహణ, జల సంరక్షణ, వన మహోత్సవం, ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ, వరదల నిర్వహణ మరియు భద్రత వంటి ఏడు ప్రధాన అంశాలపై సంబంధిత శాఖల అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు.

సర్పంచ్ వెంకటేష్ మాట్లాడుతూ గ్రామాల్లో పచ్చదనం తగ్గిపోవడం వల్లే తీవ్రమైన ఎండలు పెరుగుతున్నాయని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు శుభ్రమైన నీటినే తాగాలని కోరారు. తాటిగూడను ప్లాస్టిక్ రహిత గ్రామపంచాయతీగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు.



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా కృషి చేయాలని, వర్షాకాలం ప్రారంభానికి ముందే గ్రామంలోని విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని అధికారులను కోరారు.

కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మౌనిక, ఉపసర్పంచ్ తమ్మినేడి విజయలక్ష్మి శ్యామ్ శేఖర్, రెవెన్యూ అధికారి సత్యపాల్ రెడ్డి, వ్యవసాయ అధికారి నాగదీప్తి, ఉపాధ్యాయురాలు రమాదేవి, అంగన్‌వాడీ టీచర్ రూప, వివో అధ్యక్షురాలు మడావి లక్ష్మి, గ్రామ ప్రజలు, యువకులు, పెద్దలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## దళిత క్రైస్తవులకు జరుగుతున్న అన్యాయంపై క్రైస్తవ పాస్టర్లు, నాయకుల ధ్వజం

భారతీయ షెడ్యూల్డ్ కులాలకు మత స్వేచ్ఛ సత్యమా? స్వప్నమా

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) జూన్ 06: 76 ఏండ్లుగా అన్యాయం చేసిన రాష్ట్రపతి ఉత్తర్వును రద్దు చేయాలి అనే అంశం మీద స్థానిక బెరాకా సమావేశపు హాలులో శేరిలింగంపల్లి క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ పత్రికా సమావేశం నిర్వహించింది.

పి ఏసుపాదం , ఎడ్వర్డ్ రాజ్ ల అధ్యక్షతన జరిగిన విలేఖరుల సమావేశానికి మాజీ అదనపు డిజిపి డాక్టర్ కె.బాబురావు ఐపిఎస్ (రిటైర్డ్) ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

10 ఆగస్ట్ 1950 లో ఆనాడు అధికారంలో ఉన్న ప్రభుత్వం షెడ్యూల్ కులాల రాష్ట్రపతి ఉత్తర్వు జారీ చేసింది. "హిందు మతం కాకుండా ఇతర మతాన్ని స్వీకరించిన లేదా ఆచరించే ఏ వ్యక్తి షెడ్యూల్ కులానికి చెందిన సభ్యుడిగా గుర్తించబడడు" అని రాష్ట్రపతి ఉత్తర్వు చెప్పింది. ఈ ఉత్తర్వు దళితులను మత పరంగా విభజించింది. మత స్వేచ్ఛ ప్రాథమిక హక్కుగా ప్రకటించిన దేశంలో మతపరమైన షరతును దళితులకు విధించడమంటే దళితుల మెడకు ఉచ్చు బిగించి ప్రాథమిక హక్కులకు దూరం చేసింది. ఈ ఉత్తర్వు వల్ల మత స్వేచ్ఛ శాశ్వతంగా నిరాకరించబడి దళితులకు ఆత్మగౌరవ సమస్యగా పరిణమించింది.




వేలాది సంవత్సరాలుగా కుల వివక్షను అనుభవిస్తున్న దళితులు ఈ ఉత్తర్వు వల్ల రాజ్యాంగపరంగా లభించే విద్య, ఉద్యోగాలు, రాజకీయ ప్రాతినిధ్యం వంటి వాటికి అర్హత లేనివారుగా పరిగణించబడి, స్వాతంత్ర్య ఫలాలను అనుభవించలేకపోతున్నారు. అంతే కాకుండా కుల వివక్ష అవమానాలు, దాడులు, హింస నుండి కాపాడే రక్షణ కవచమైన ఎస్సీ/ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం వర్తించకుండా పోతుంది. సుమారు 25 కోట్ల దళితులకు వర్తించని హక్కు ప్రాథమిక హక్కు అనబడుతుందా ఓసీ/ బిసి / ఎస్టీ లలో ఏ వర్గానికి లేని మతపరమైన షరతు ను దళితులకు మాత్రమే విధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము. రాజ్యాంగ స్ఫూర్తికి, మౌలిక లక్ష్యాలకు విరుద్ధమైన రాష్ట్రపతి ఉత్తర్వును రద్దు చెయ్యాలని రాజ్యాంగ నిపుణులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అయినప్పటికీ ప్రభుత్వాలు ఈ సమస్యను పట్టించుకోవడం లేదు. క్రైస్తవమతం కులాన్ని గుర్తించదని చింతాడ ఆనంద్ వర్సెస్ ఆంధ్రప్రదేశ్ కేసులో తీర్పు చెప్పిన సుప్రీం కోర్టుకు దేశమంతటా కులం వున్నసంగతి కనబడలేదా? కారంచేడు, చుండూరులలో జరిగిన మారణకాండలు క్రీస్తును నమ్మిన దళితుల మీద జరిగాయన్న చారిత్రక సామాజిక సత్యాన్ని పక్కనపెట్టి, మతం మారిన దళితుల కులం మాయమవుతుందని సుప్రీం కోర్టు తీర్పు చెప్పడం హాస్యాస్పదంగా ఉన్నది. భారతీయ దళితులు కులవివక్షతో బాధపడుతున్నారు గాని మత సమస్యతో కాదన్న విషయాన్ని నిర్లక్ష్యపెట్టరాదు. మతం మారవచ్చు గాని కులం మారడానికి వీలు లేదని సుప్రీమ్ కోర్టు అనేక సందర్భాల్లో అభిప్రాయపడిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాము. పుట్టుకతో వర్తించే కులం మతం మారడం వల్ల దానంతట అదే కనుమరుగు కాదని సిఎం ఆరుముగం వర్సెస్ రాజగోపాల్ (1976)కైలాష్ సోంకర్ వర్సెస్ మాయాదేవి (1984) కేసుల్లో బల్లగుద్ది తీర్పులు వెల్లడించాయి. చింతాడ ఆనంద్ కేసులో తీర్పు చూస్తుంటే సుప్రీం కోర్టు గతంలో వెల్లడించిన తీర్పులకు విరుద్ధంగా వివాదాస్పదంగా కనిపిస్తుంది. కార్యక్రమంలో మధు, కొమ్ము సాగర్, తెట్టెబావి ఆనంద్, ప్రకాష్, టి. ఆర్. రాజు, స్వర్ణలత, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**-కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నాం అందర్నీ ఆదుకుంటాం**

చిన్న శంకరంపేట్ (విజన్ ఆంధ్ర )మండలంలో రాదేశాం ఫంక్షన్ హాల్లో మండలంలోని లబ్ధిదారులకు మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు మొత్తం 115 మంది లబ్ధిదారులకు రూ.1,05,12,480/ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను స్వయంగా అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ, "రాష్ట్ర ప్రభుత్వం పేద ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోంది. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకం అందేలా చర్యలు తీసుకుంటున్నాం. లబ్ధిదారులందరూ ఈ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు మోహన్ నాయక్ మాజీ సర్పంచ్ రాజ్ రెడ్డి మాజీ మండల పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గోపాల్ రెడ్డి స్థానిక సర్పంచ్ కంచర్ల చంద్రశేఖర్ పోతురాజు రమణ శంభుని రాజు ఆయా గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కోహెడ అంతర్జాతీయ సమీకృత ఫ్రూట్ మార్కెట్ తెలంగాణ వ్యవసాయ రంగానికి కొత్త దిశ

రంగారెడ్డి ప్రతినిధి, జూన్ 6 (విజన్ ఆంధ్ర ): కోహెడ అంతర్జాతీయ సమీకృత ఫ్రూట్ మార్కెట్ తెలంగాణ వ్యవసాయ రంగానికి కొత్త దిశ కానుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం కోహెడలో అంతర్జాతీయ సమీకృత ఫ్రూట్ మార్కెట్ నిర్మాణానికి, ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ కాంప్లెక్స్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసారు. శంకుస్థాపన కార్యక్రమంలో ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎంఎల్ఏ లు మల్ రెడ్డి రంగా రెడ్డి, వీర్లపల్లి శంకరయ్య, నవీన్ యాదవ్, కసిరెడ్డి నారాయణ రెడ్డి, జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్లు చంద్రారెడ్డి, కిరణ్మయి, గడ్డిఅన్నారం మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు. రంగారెడ్డి జిల్లా కోహెడలో అంతర్జాతీయ సమీకృత ఫ్రూట్ మార్కెట్ నిర్మాణానికి శంకుస్థాపన సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించడంతో పాటు రైతులకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. గతంలో రైతులు పండించిన పండ్లు, కూరగాయలు, పాలు హైదరాబాద్ నగర ప్రజల అవసరాలను తీర్చేవని, అయితే పట్టణీకరణ మరియు రియల్ ఎస్టేట్ విస్తరణ కారణంగా వ్యవసాయ భూముల విస్తీర్ణం తగ్గిందన్నారు. ప్రస్తుతం కోటి ముప్పై లక్షలకు పైగా జనాభా కలిగిన హైదరాబాద్ అంతర్జాతీయ నగరంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ఆహార అవసరాలను తీర్చేందుకు ఆధునిక వ్యవసాయ మౌలిక వసతులు అవసరమని తెలిపారు. గతంలో తాత్కాలిక షెడ్లలో నిర్వహించిన మార్కెట్లో ప్రమాదాలు చోటుచేసుకున్నాయని గుర్తు చేస్తూ, రైతులకు భద్రతతో కూడిన అంతర్జాతీయ ప్రమాణాల మార్కెట్ను ఏర్పాటు చేస్తామన్న హామీ మేరకు 240 ఎకరాల్లో ఆధునిక ఫ్రూట్ మార్కెట్ను నిర్మిస్తున్నామని చెప్పారు. అంతర్జాతీయ విమానాశ్రయం తర్వాత కోహెడ ఫ్రూట్ మార్కెట్ రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పండ్లు, కూరగాయల ఉత్పత్తిని పెంచాల్సిన అవసరం ఉందని, కందుకూరు ప్రాంతంలో ఉత్పత్తి అయ్యే టమోటా ఆధారంగా సాస్ తయారీ పరిశ్రమను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. రైతులకు మార్కెటింగ్, నిల్వ, ప్రాసెసింగ్ సదుపాయాలు కల్పించడం ద్వారా వ్యవసాయాన్ని లాభదాయకంగా మారుస్తామని తెలిపారు. ఫ్రూట్ మార్కెట్ నిర్మాణ పనులు వేగంగా పూర్తయ్యేలా అవసరమైన నిధులను గ్రీన్ ఛానల్ ద్వారా విడుదల చేస్తామని, ఈ ఏడాది డిసెంబర్ నాటికి మార్కెట్ కార్యకలాపాలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రెండు సంవత్సరాల్లో ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణం చేపడుతున్నామని, ప్రపంచ ప్రసిద్ధి చెందిన సంస్థలను అక్కడకు ఆకర్షించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. అలాగే రీజనల్ రింగ్ రోడ్, పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, వరంగల్ మరియు ఆదిలాబాద్ విమానాశ్రయాల అభివృద్ధి వంటి కీలక ప్రాజెక్టులను ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అవుటర్ రింగ్ రోడ్ పరిధిలోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 12 క్లస్టర్లుగా విభజించి సమీకృత ఆధునిక కార్యాలయ సముదాయాల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం రిజిస్ట్రేషన్ల ద్వారా రాష్ట్రానికి భారీ ఆదాయం వస్తోందని, ఆ ఆదాయానికి అనుగుణంగా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, వరి పంటకు క్వింటాల్కు రూ.500 బోనస్ అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో రికార్డు స్థాయిలో ధాన్యం ఉత్పత్తి నమోదైందని చెప్పారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో భాగంగా రాష్ట్రంలో 15 లక్షల కొత్త రేషన్ కార్డులు జారీ చేశామని, 3.28 కోట్ల మందికి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, రైతులకు రూ.20 వేల కోట్ల రుణమాఫీ, మహిళలకు వడ్డీ రాయితీతో బ్యాంకు లింకేజ్ రుణాలు, మహిళల ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాల...

# వరాలు కురిపించని ముఖ్యమంత్రి కొండంత ఆశలు గోరంత హామీలు

**- ముఖ్యమంత్రి సభ రివ్యూ**

**- జడ్చర్ల ప్రజల్లో నిరాశ**

**- ఎమ్మెల్యే అడిగినా.. సీఎం వినలేదు అన్న చర్చ జోరు**

**- ప్రతిపక్షాలపై విమర్శలే తప్ప.. నియోజకవర్గ సమస్యలపై స్పష్టత కరువు**

ముఖ్యమంత్రి పర్యటన అంటే సాధారణంగా అభివృద్ధి వరాలు, కొత్త హామీలు, నిధుల ప్రకటనలు, స్థానిక సమస్యలకు పరిష్కారాలపై స్పష్టత వస్తుందని ప్రజలు ఆశిస్తారు. అయితే జడ్చర్లలో శుక్రవారం నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభ అనంతరం మాత్రం ప్రజల్లో ఆశల కంటే నిరాశే ఎక్కువగా కనిపిస్తోంది. కొండంత అంచనాలతో సభకు వచ్చిన ప్రజలకు గోరంత హామీ కూడా దక్కలేదనే భావన వ్యక్తమవుతోంది.

జడ్చర్లను రెవెన్యూ డివిజన్గా ప్రకటించాలని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి బహిరంగ వేదికపై ముఖ్యమంత్రిని కోరినా, సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగంలో ఆ అంశంపై ఎలాంటి స్పష్టమైన ప్రకటన రాకపోవడం చర్చనీయాంశంగా మారింది. దీంతో ఎమ్మెల్యే సార్ అడిగారు.. సీఎం సార్ ఇవ్వలేదు అనే వ్యాఖ్యలు సోషల్ మీడియాలో విస్తృతంగా వినిపిస్తున్నాయి.

ఎమ్మెల్యే సమస్యల జాబితా పెద్దదే..

పరిష్కారాలపై ముఖ్యమంత్రి మౌనం

కొత్త మండలాల ఏర్పాటు, జడ్చర్ల రెవెన్యూ డివిజన్, బైపాస్ రోడ్డు, నూతన పోలీస్ స్టేషన్, ట్రాఫిక్ సమస్యల నివారణ, ఏరియా ఆసుపత్రిలో సిబ్బంది కొరత, నూతన బస్సు డిపో ఏర్పాటు, రోడ్ల ఆధునీకరణ వంటి కీలక సమస్యలపై ముఖ్యమంత్రి స్పందిస్తారని ప్రజలు ఆశించారు. అయితే సభలో వాటిలో ఏ ఒక్క అంశంపైనా స్పష్టమైన హామీ



లేకపోవడం స్థానికుల్లో అసంతృప్తికి కారణమైంది.

అంతేకాకుండా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి గుర్తు చేసినప్పటికీ వాటిపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించకపోవడం ప్రజలను మరింత నిరాశకు గురిచేసిందని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

ప్రాజెక్టుల సందర్శన.. ప్రకటనలు మాత్రం కనిపించలేదు

ఉమ్మడి పాలమూరు జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల పురోగతిని పరిశీలించేందుకు వచ్చిన ముఖ్యమంత్రి నుంచి జిల్లాకు ప్రత్యేక నిధులు, అభివృద్ధి ప్యాకేజీలు లేదా కీలక ప్రకటనలు వస్తాయని ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు భారీ జన సమీకరణ చేశాయి. సభ ముగిసే సరికి ప్రజల చేతికి పడింది మాత్రం రాజకీయ విమర్శలే అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

సభ ఆరంభం నుంచి ముగింపు వరకు ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్పై విమర్శలు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్పై రాజకీయ దాడులు ప్రధానంగా వినిపించగా, జడ్చర్ల నియోజకవర్గ అభివృద్ధి అంశాలు లేదా జిల్లా అవసరాలపై స్పష్టమైన ప్రకటనలు కనిపించలేదని పలువురు పేర్కొంటున్నారు.

పాలమూరు-రంగారెడ్డి హామీపై కూడా సందేహాలే

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ఏడాదిలో పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ప్రకటించినప్పటికీ ప్రజల్లో ఆశావాదం కంటే అనుమానాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. గత 12 ఏళ్లుగా నత్తనడకన సాగుతున్న ఈ ప్రాజెక్టు ఇప్పటికీ పూర్తిస్థాయిలో ముందుకు సాగకపోవడం, కొద్ది నెలల క్రితమే 30 నెలల్లో పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించడం, ప్రస్తుతం మాత్రం ఏడాది గడువును చెప్పడం ప్రజల్లో సందేహాలకు తావిస్తోంది.పనుల పురోగతిలో గణనీయమైన మార్పు కనిపించని పరిస్థితుల్లో తాజా హామీలు కూడా నీటిమీద రాతలు గా మారే ప్రమాదం ఉందనే అభిప్రాయం స్థానికుల్లో వ్యక్తమవుతోంది.

ఆశలతో ఎదురుచూసిన ప్రజలకు నిరాశే మిగిలిందా..?

జడ్చర్ల నియోజకవర్గ ప్రజలు, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు ముఖ్యమంత్రి సభ ద్వారా ఏదో ఒక తీపి కబురు వినిపిస్తుందని ఆశించారు. సాగునీటి ప్రాజెక్టులపై సాధారణ హామీలు మినహా జిల్లా అభివృద్ధి, స్థానిక సమస్యలు, ఎన్నికల హామీల అమలుపై స్పష్టత లేకపోవడంతో సభ అనంతరం ప్రజల్లో నిరాశ నెలకొన్నట్లు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

వరాలు కురుస్తాయని ఎదురుచూసిన సభ... రాజకీయ విమర్శల వేదికగానే ముగిసింది అనే వ్యాఖ్య ప్రస్తుతం జడ్చర్లలో విస్తృతంగా వినిపిస్తోంది.

## యాదవ విద్యావంతుల వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులుగా ముంత శివశంకర్ యాదవ్ ఎన్నిక



కొత్తకోట జూన్ 06.(విజన్ ఆంధ్ర): కొత్తకోట: పట్టణ కేంద్రంలో నిర్వహించిన యాదవ విద్యావంతుల సమావేశానికి బీసీ కులాల ఐక్య వేదిక గౌనికాడి రాములు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైకని బాలు యాదవ్, మహబూబ్ నగర్ జిల్లా యాదవ విద్యావంతుల వేదిక అధ్యక్షులు అంజన్న యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవ విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. చదువును మధ్యలో మానేసిన విద్యార్థులను గుర్తించి, తిరిగి వారి విద్యను కొనసాగించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. విద్య ద్వారానే సమాజంలో తగిన గుర్తింపు, గౌరవం మరియు అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

అనంతరం యాదవ విద్యావంతుల వేదిక నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వనపర్తి జిల్లా అధ్యక్షులుగా ముంత శివశంకర్ యాదవ్, ఉపాధ్యక్షులుగా బింగి శ్రీశైలం యాదవ్, ప్రధాన కార్యదర్శిగా సత్యం యాదవ్, కోశాధికారిగా మద్దేమోని గట్టన్న యాదవ్ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు సభలో పాల్గొన్న నాయకులు, సభ్యులు శుభాకాంక్షలు తెలియజేస్తూ, యాదవ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

## చెరువులో పడి ఒకరి మృతి

ముధోల్:06జూన్:విజన్ ఆంధ్ర. చెరువులో పడి ఒకరు మృతి చెందిన సంఘటన ముధోల్ మండలంలోని ఎడ్ బిడ్ గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై బిట్ల పెర్సిస్ వివరాల ప్రకారం ఎడ్ బిడ్ గ్రామానికి చెందిన విట్టల్ రెడ్డి (59) అనే వ్యక్తి గత నాలుగు సంవత్సరాలుగా అనారోగ్య సమస్యలతో బాధ పడుతుండేవాడు. శనివారం ఉదయం బయటికి వెళ్లి వస్తానని చెప్పి అనారోగ్య సమస్యలతో, జీవితంపై విరక్తి చెంది మద్యం మత్తులో చెరువులో పడి మృతి చెందినట్లు ఎస్సై వివరించారు. భార్య పుష్పాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు

# ఘనంగా తల్లోజు ఆచారి జన్మదిన వేడుకలు

### - బ్లడ్ డొనేషన్ క్యాంప్, రోగులకు పండ్ల పంపిణీ

కల్వకుర్తి జూన్ 6 (విజన్ ఆంధ్ర) : కల్వకుర్తి పట్టణంలో బీజేపీ సీనియర్ నాయకులు, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి 60వ జన్మదిన వేడుకలను బీజేపీ జిల్లా కార్యదర్శి గుర్రాల రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ ఏర్పాటు చేయడంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గుర్రాల రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ తల్లోజు ఆచారికి హృదయపూర్వక 60వ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గత 40 సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తూ, ఈ ప్రాంతంలో పార్టీ జెండాను ఎగురవేస్తూ, కాషాయ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో తల్లోజు ఆచారి విశేష సేవలు అందించారని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలే తన బలమని భావిస్తూ రాష్ట్ర స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేసిన నాయకుడిగా తల్లోజు ఆచారి గుర్తింపు పొందారని అన్నారు. రాబోయే రోజుల్లో మరింత ఉత్సాహంతో పనిచేసి పార్టీ అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు.

అలాగే రాబోయే ఎన్నికల్లో తల్లోజు ఆచారిని కల్వకుర్తి ఎమ్మెల్యేగా చూడాలని పార్టీ కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.



భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించి ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నారెడ్ల శేఖర్ రెడ్డి, బోడ నరసింహ, కౌన్సిలర్ రామకృష్ణ, బాబీ దేవ్, నరేష్ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని తల్లోజు ఆచారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవా కార్యక్రమాలకు విశేష స్పందన లభించగా, రక్తదాన శిబిరంలో పలువురు యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసి మానవతా సేవలను చాటిచెప్పారు.

# వార్డు సభలు నిర్వహించిన మున్సిపల్ చైర్‌పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్

కల్వకుర్తి జూన్ 6 (విజన్ ఆంధ్ర) : ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కల్వకుర్తి మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ పర్యటించి వార్డు సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా 7, 8, 9, 10, 11, 12 వార్డుల ప్రజలను కలిసి వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. వార్డు ప్రజలు తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుద్ధ్యం తదితర సమస్యలను చైర్‌పర్సన్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు వినిపించిన సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. అనంతరం 16వ వార్డులో రూ. 2 లక్షల వ్యయంతో చేపట్టనున్న అండర్ డ్రైనేజీ పనులను చైర్‌పర్సన్ ప్రారంభించారు. మున్సిపల్ పరిధిలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్, కమిషనర్ మహమ్మద్ షేక్, కౌన్సిలర్లు ఎజాస్, కోడెల



లలిత, గణేష్, చిత్తారి ఎల్లమ్మ, శ్రీను, చిమ్ముల లలిత, శ్రీకాంత్ రెడ్డి, కొల్లోజు రాజేష్, రామకాంత్ రెడ్డి, మక్బుల్, నాయకులు గోరేటి శ్రీను, కేశవులు, శివప్రసాద్, రెహనా, శివ, దున్న సురేష్, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జడ్చర్ల డంపింగ్ యార్డ్ విషదాహం, అధికారుల మొద్దునిద్రతో రైతుల 30 ఎకరాలు నాశనం!

- సర్వే నం.439, 440లో రూ. లక్షలలో నష్టం విషపు పొగలు, కలుషిత నీటితో పంటలు బూడిద
- బోరు బావులు కలుషితం, పాడి పశువులు మృతి పాల దిగుబడి సున్నాకు పడిపోయింది
- గొర్రెల ఫారాలు సర్వనాశనం, కాలుష్యంతో లక్షల విలువైన గొర్రెలు మృత్యువాత
- మున్సిపల్ కమిషనర్‌కు, రెవెన్యూ అధికారులకు, కలెక్టర్‌కు వినతిపత్రాల వర్షం ఫైళ్లు మాత్రం టేబుల్‌పైనే

జడ్చర్ల, జూన్ 6,(విజన్ ఆంధ్ర): మా పొలాలు కాదు, మా బతుకులే కాల్చేస్తున్నారు. అధికారులు మాత్రం కళ్లు మూసుకుని చెవులు మూసుకుని కూర్చున్నారు – ఇదీ జడ్చర్ల మున్సిపాలిటీ డంపింగ్ యార్డ్ పరిసర రైతుల ఆవేదన. మున్సిపాలిటీ నిర్లక్ష్యం, అధికారుల నిర్లిప్తతతో సర్వే నంబర్లు 439, 440లోని 30 ఎకరాల సారవంతమైన భూములు విషపు డంప్‌గా మారాయి. చిట్టమోని పెంటయ్య, రాములు, నర్సింలు యాదవ్, జయలక్ష్మి, మల్లేష్ యాదవ్, వెంకటయ్య, వడ్లని పెద్ద నరసింహులు, చిన్న నరసింహులు, మెకం ఆంజనేయులు, నడిపి ఆంజనేయులు తదితర రైతులు గత కొంతకాలంగా ఈ సమస్యపై మున్సిపల్ కమిషనర్, రెవెన్యూ అధికారులు, జిల్లా కలెక్టర్‌కు పలుమార్లు వినతిపత్రాలు అందజేశారు. కానీ ఒక్క అధికారి కూడా క్షేత్రస్థాయికి వచ్చి పరిశీలించలేదు. కళ్లు తెరిచి పట్టించుకున్న పాపాన పోలేదు అని రైతులు మండిపడుతున్నారు. ఫైళ్లు మాత్రం టేబుళ్లపై దుమ్ముపడుతున్నాయని ఆరోపించారు. రోజూ మున్సిపాలిటీ వాహనాలలో తెచ్చి పడేసే చెత్తను అక్కడే తగలబెట్టడంతో వెలువడే విషపూరిత పొగలు ఊపిరాడని పరిస్థితి తెచ్చాయి. వర్షం పడితే ఆ వ్యర్థాలన్నీ పొలాల్లోకి, బోరు బావుల్లోకి చేరిపోతున్నాయి. ఫలితంగా బోర్లు కలుషితమై పాడి పశువులు రోగాల బారిన పడి పాల దిగుబడి సున్నాకు పడిపోయింది. గొర్రెల ఫారాలు పెట్టుకున్న రైతులకు లక్షల నష్టం – కాలుష్యంతో అనేక గొర్రెలు మృత్యువాత పడ్డాయి. భూమి సారం నాశనమై పంటలు చేతికొచ్చేలోపే ఎండిపోతున్నాయని రైతులు కన్నీరుపెట్టుకుంటున్నారు.

పదేపదే వినతులు ఇచ్చినా పట్టించుకోని అధికారులు వెంటనే స్పందించి డంపింగ్ యార్డ్‌ను పట్టణానికి దూరంగా తరలించాలి. నాశనమైన 30 ఎకరాలకు, చనిపోయిన పశువులకు తగిన నష్టపరిహారం చెల్లించాలి అని బాధిత రైతులు హెచ్చరిస్తున్నారు. ఫోటోలో కనిపిస్తున్న చెత్త, వెలువడుతున్న పొగలు అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, రెవెన్యూ అధికారులు స్పందించి సర్వే నంబర్లు 439, 440లోని డంపింగ్ యార్డ్‌ను పూర్తిగా తొలగించి రైతులను ఆదుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



–రైతు చిట్టామోని మల్లేష్ యాదవ్



## ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతా

### -సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్

వెల్దండ జూన్ 06 (విజన్ ఆంధ్ర): సమస్యలు లేని గ్రామంగా తీర్చిదిద్దుతా అని సర్పంచి మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ అన్నారు. గ్రామపంచాయతీలో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. శనివారం వారి వెంట కార్యదర్శి గిరి తో కలసి వార్డుల్లో పర్యటించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు పాలాది మల్లీశ్వరి రంగనాథం. గోసుల కొండల్, గుద్దటీ కిష్టల్, చిమ్ముల తిరుపతి రెడ్డి, మట్ట భరత్ గౌడ్, తాంద్ర సంజీవ, ఎండి పరీద్, గ్రామ పంచాయతీ సిబ్బంది , తదితరులు ఉన్నారు.

## ఉండబండ మాజీ సర్పంచ్ గంగప్ప మృతి



అనంతపురం టౌన్ జూన్ 6 ( విజన్ ఆంధ్ర ): విడపనకల్ మండలం ఉండబండ గ్రామ మాజీ వైసిపి దళిత సర్పంచ్ చకారి గంగప్ప (64) అనారోగ్య కారణంతో శుక్రవారం రాత్రి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గంగప్ప ప్రతి ఒక్కరిని ఎంతో ఆప్యాయతతో పలకరిస్తూ ఉండేవారని అలాంటి వ్యక్తి మా నుంచి దూరం అవ్వడం చాలా బాధాకరమని గ్రామస్థులు తెలిపారు. మరణ వార్త తెలుకున్న గ్రామ ప్రజలు నాయకులు గంగప్ప కు ఘనంగా నివాళులు అర్పించి అయన ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు. ఆయనకు భార్య కుమారులు కూతుర్లు ఉన్నారు.

# ప్రకృతిలో నడవడం వల్ల అనేక లాభాలు

### -- అచ్చంపేట ఎఫ్‌డీవో చంద్రశేఖర్

### -- నల్లమలలోని ప్రతాపరుద్రుడి కోట ట్రెక్కింగ్ విజయవంతం

అచ్చంపేట, జూన్ 6: ( విజన్ ఆంధ్ర) ప్రకృతి ఒడిలో నడవడం వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని, చెట్లు విడుదల చేసే సహజ రసాయనాలు శరీర రోగనిరోధక శక్తిని పెంపొందించడంలో దోహదపడతాయని అచ్చంపేట అటవీశాఖ ఎఫ్‌డీవో చంద్రశేఖర్ తెలిపారు.

ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అటవీశాఖ ఆధ్వర్యంలో శనివారం నల్లమల అటవీ ప్రాంతంలోని చారిత్రక ప్రతాపరుద్రుడి కోట వరకు ట్రెక్కింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అచ్చంపేట నుంచి ప్రత్యేక వాహనంలో మన్ననూర్ సమీపంలోని నిరంజన్ షావలి దర్గా వరకు చేరుకుని అక్కడి నుంచి ట్రెక్కింగ్‌ను ప్రారంభించారు. సుమారు మూడు గంటల పాటు సాగిన ఈ ట్రెక్కింగ్‌లో అటవీశాఖ అధికారులు వివిధ రకాల మొక్కలు, చెట్లు, పక్షులు, అడవిలో లభించే పండ్లు, అలాగే ప్రతాపరుద్రుడి కోట చారిత్రక విశిష్టత గురించి సభ్యులకు వివరించారు. విశాఖపట్నం, హైదరాబాద్ నగరాల నుంచి వచ్చిన పర్యాటకులు కూడా ట్రెక్కింగ్‌లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎఫ్‌డీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ, నిత్యజీవితంలో పెరుగుతున్న ఒత్తిడిని తగ్గించుకోవడానికి ప్రకృతి మధ్య గడపడం ఉత్తమ మార్గమన్నారు. అడవులు, కొండలు, పచ్చని వాతావరణంలో నడవడం వల్ల శరీరానికి వ్యాయామం లభించడంతో పాటు మనస్సుకు ఉల్లాసం, ప్రశాంతత కలుగుతాయని పేర్కొన్నారు. అడవుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, నల్లమల ప్రాంతంలో ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించామని తెలిపారు.

అచ్చంపేట వాకర్స్ అసోసియేషన్ ప్రకృతి పరిరక్షణ, ఆరోగ్య చైతన్యంలో ఇతరులకు ఆదర్శంగా నిలుస్తోందని ఆయన అభినందించారు.

ట్రెక్కింగ్‌లో పాల్గొన్న వాకర్స్ ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ ఉత్సాహంగా కోట శిఖరాన్ని చేరుకున్నారు. నల్లమల అటవీ సోయగాలు, పచ్చని ప్రకృతి దృశ్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ప్రకృతితో మమేకమై గడిపిన ఈ ట్రెక్కింగ్ ప్రయాణం జీవితాంతం గుర్తుండిపోయే అనుభూతిని కలిగించిందని అచ్చంపేట వాకర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు చందునాయక్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో అచ్చంపేట ఎస్ఆర్‌వో మహ్మద్ అబ్దుల్ సుబూర్, ఉప తహసీల్దార్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్, కోశాధికారి పోల శ్రీను, బీట్ అధికారులు ఆశ, రజిత, శోభారాణి, పార్వతి, హనుమంతు, రమేష్, వాకర్స్ సభ్యులు నిరంజన్, బషీర్, గుజ్జరి నర్సింహ, గణపతి, సాయిరాం, మాధ్య, రిటైర్డ్ తహసీల్దార్ ఎక్బాల్, రూప్ల, తాహేర్ పాషా, ప్రకాష్, లింగాచారి, రఘు, కృష్ణమాచారి, కుమార్, మల్లేష్, రాజు, ఉస్సేన్, శంకర్, తిరుపతయ్య, శ్రీనివాసాచారి, రత్నాకర్‌రావు, ఫారెస్ట్ వాచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# బెక్కెంలో 'ప్రజా పాలన' గ్రామసభ

చిన్నంబావి,జూన్ 6 : (విజన్ ఆంధ్ర) రాష్ట్ర ప్రజా పాలనా ప్రత్యేక ప్రణాళికలో భాగంగా శనివారం వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం బెక్కెం గ్రామంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలుపై అధికారులు,ప్రజాప్రతినిధులు గ్రామస్థులతో చర్చించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా చర్యలు తీసుకుంటామని, గ్రామాభివృద్ధికి ప్రజలు సహకరించాలని కోరారు. సభలో ఎంపీడీఓ ఆదర్శ్ గౌడ్,సర్పంచ్ కమలాబాయి,ఉపసర్పంచ్ బి.శివుడు,పంచాయతీ కార్యదర్శి గోపాల్‌రెడ్డి,ఏఈఓ,వార్డుసభ్యులు కోట్ల రాము,గోవిందు,అంగన్‌వాడీ టీచర్ ప్రమీల,ఆశా కార్యకర్తలు లక్ష్మి,సుజాత,గ్రామప్రజలు పాల్గొన్నారు.

# మూడు దశాబ్దాల నిరీక్షణ

చర్ల, జూన్ 6 (విజన్ ఆంధ్ర): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని వద్దిపేట చెక్ డ్యాం నిర్మాణం కోసం ఇరవై రెండు గిరిజన గ్రామాల ప్రజలు గత మూడు దశాబ్దాలుగా కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారు. నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ పాలనలో కొయ్యూరు గ్రామంలో జరిగిన భారీ బహిరంగ సభలో నాటి మంత్రి, నేటి భారీ నీటిపారుదల శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఈ చెక్ డ్యాం నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఆ తర్వాత 2004లో వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో 'జలయజ్ఞం' కింద సర్వేలు జరిగాయి. ఈ ప్రాజెక్ట్ కోసం నాటి జెడ్పీ చైర్మన్ చందా లింగయ్య పాదయాత్ర చేసి ఐటీడీఏ పీఓకు వినతిపత్రం కూడా సమర్పించారు. కానీ ఆ ప్రస్థానం అక్కడితోనే ఆగిపోయింది.

మలిదశలో పోరాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో కూడా గత పాలకులు 2018 ఎన్నికల సమయంలో వద్దిపేట ప్రస్తావన తెచ్చి ఓట్లకు ఎరగా వాడుకున్నారే తప్ప, గిరిజన భూములకు నీరందించే ఈ ప్రాజెక్టును పూర్తిగా విస్మరించారు. పుష్కలమైన వనరులు ఉండి, ప్రభుత్వం తలుచుకుంటే సాధ్యం కానిది ఏదీ లేదని తెలిసి కూడా వద్దిపేట చెక్ డ్యాం గిరిజన పేదలకు ఒక తీరని కలగానే మిగిలిపోవడం శోచనీయం.

**తాలిపేరు నీరు గిరిజనేతరులకేనా? గిరిపుత్రుల ఆవేదన!**

ప్రస్తుతం చర్ల మండలంలో ఉన్న తాలిపేరు ప్రాజెక్టు ద్వారా స్థానిక గిరిజనుల పంట పొలాలకు కేవలం 20% మాత్రమే సాగునీరు అందుతోంది. మిగతా 80% నీరు గిరిజనేతరుల భూములకే మళ్ళుతోందని ఇక్కడి ఆదివాసీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ వద్దిపేట పరిసర ప్రాంతంలో చెక్ డ్యాం నిర్మిస్తే గిరిజన భూములకు 90% మేర సాగునీరు అందుతుందని అంచనా. పక్కనే పుష్కలమైన నీరు ప్రవహిస్తున్నా, తమ పంట భూములు ఎడారిగా మారుతున్నాయని, గత పాలకులు ఎత్తిపోతల (లిఫ్ట్ ఇరిగేషన్) పథకాల ద్వారా నీరిస్తామని చెప్పి తూతూమంత్రంగా సర్వేలు చేసి చేతులు దులుపుకున్నారని ఇక్కడి గిరిజన రైతులు మండిపడుతున్నారు.

**గిరిజన సంఘాల ఆవేదన:**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో ఉన్న ప్రాజెక్టుల మరమ్మత్తులను పట్టించుకోలేదు. ఎవరి స్వలాభం కోసమో నూతన ప్రాజెక్టులపై చూపిన చొరవ, ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న ఓద్దిపేట లాంటి ఏజెన్సీ లో చెక్ డాములపై చూపకపోవడం అత్యంత బాధాకరం."

**అనుమతుల చిక్కులు వీడాలంటే.. 'పూసుగుప్ప–బోయినపల్లి' మధ్యే శ్రేయస్కరం!**

వద్దిపేట ప్రాంతంలో చెక్ డ్యాం నిర్మించాలనుకుంటే ఒక సాంకేతిక సమస్య ఉంది. వద్దిపేట వద్ద ఉన్న తాలిపేరు నది ఒడ్డు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన 'టేకులూరు' గ్రామాన్ని తాకుతుంది. అక్కడ నిర్మిస్తే ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ప్రభుత్వ అనుమతులతో పాటు ఫారెస్ట్ క్లియరెన్స్ కూడా కావాలి. దీనివల్ల ప్రాజెక్ట్ మరింత ఆలస్యమయ్యే ప్రమాదం ఉంది.

దీనికి ప్రత్యామ్నాయంగా, వద్దిపేటకు దాదాపు 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న తెలంగాణ సరిహద్దు భూభాగాలు పూసుగుప్ప – బోయినపల్లి గ్రామాల మధ్య ఈ చెక్ డ్యాం నిర్మిస్తే ఎంతో శ్రేయస్కరమని స్థానికులు సూచిస్తున్నారు,ఇక్కడ నిర్మిస్తే ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంతో పనిలేదు, కేవలం రిజర్వ్ ఫారెస్ట్ అనుమతులు మాత్రమే సరిపోతాయి. లబ్ధి పొందే గ్రామాలు పూసుగుప్ప, వద్దిపేట, ఉంజుపల్లి, వెంకటచెరువు, గన్నవరం కాలనీ, లెనిన్ కాలనీ, చర్ల, కొయ్యూరు, సి.కత్తిగూడెం లాంటి 22



గిరిజన గ్రామాలు ఈ వొద్దిపేట చెక్ డాం కోసం ఎదురుచూస్తున్నాయి

సుమారు 10,000 ఎకరాల బీడు భూములు సస్యశ్యామలం అవుతాయి.

**ఏజెన్సీ 'అపర భగీరథుడు' తుమ్మల తలుచుకుంటేనే సాధ్యం!**

గతంలో రోడ్లు, భవనాల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు భద్రాచలం నియోజకవర్గంలో రహదారుల నెట్‌వర్క్‌ను తుమ్మల నాగేశ్వరరావు ఎలా అభివృద్ధి చేశారో అందరికీ తెలిసిందే. చర్ల మండలానికి డబుల్ రోడ్డు వచ్చిందన్నా, రవాణా కష్టాలు తీరాయన్నా అది తుమ్మల పుణ్యమే. పార్టీలు మారినా, పదవులు ఉన్నా లేకపోయినా ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న నాయకుడు ఆయన.

ఇప్పుడు ఆయన చేతిలోనే భారీ నీటిపారుదల శాఖ ఉండటంతో, చర్ల మండల ప్రజలకు నాడు ఇచ్చిన హామీని నెరవేర్చే సువర్ణావకాశం వచ్చింది. వద్దిపేట చెక్ డ్యాం నిర్మాణం చేపట్టగలిగే సామర్థ్యం, తెగువ ఉన్న ఒకే ఒక్క ఏజెన్సీ సుపరిచిత వ్యక్తి, ఆపద్బాంధవుడు తుమ్మల నాగేశ్వరరావే అని ప్రజలు బలంగా నమ్ముతున్నారు.

**చర్ల మండల ప్రజల విజ్ఞప్తి:**

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు తక్షణమే ఈ విషయంలో జోక్యం చేసుకోవాలి. చెక్ డ్యాం లేదా ఎత్తిపోతల పథకం ద్వారా ఇక్కడి సన్న, చిన్నకారు గిరిజన రైతులకు చెందిన సుమారు 7,000 ఎకరాల బంజరు భూములను సాగులోకి తీసుకురావాలి. తుమ్మల తలుచుకుంటే ఈ మూడు దశాబ్దాల కల సాధ్యమే అని 22 ఏజెన్సీ గ్రామాల ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



## జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా పోగుల లక్ష్మయ్య

ముధోల్:06జూన్:విజన్ ఆంధ్ర. ముధోల్ మండల కేంద్రమైన ముధోల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా పోగుల లక్ష్మయ్య శనివారం బాధ్యతలను చేపట్టారు. దీంతో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కర్రోల్ల బుచ్చయ్య ఆదేశాల మేరకు కళాశాల అధ్యాపకులు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా బాధ్యతలు చేపట్టిన లక్ష్మయ్య ను ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి, విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచడానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు గంగాధర్,డా. సంజీవ్ కుమార్, ప్రవీణ్ లాల్, ముస్కు రాజు,రావు,నరేష్,విజయ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**- కమాల్ పూర్ సర్పంచ్ రవికుమార్ నాయక్**



చారకొండ,జూన్ 6(విజన్ ఆంధ్ర)ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని,తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కమాల్పూర్ సర్పంచ్ రవికుమార్ నాయక్ అన్నారు.శనివారం మండలంలోని నూకలచింతవాడిక తండాల్లో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులతో కలిసి ఇంటింటి వెళ్లి ప్రభుత్వ పాఠశాలపై అవగాహన కల్పించారు.ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు ఉంటాయని చెప్పారు.కార్యక్రమంలో ఉపాధ్యాయుడు రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ల లబ్ధిదారుల ఎంపికను పారదర్శకంగా చేపట్టేందుకు చర్యలు

**- వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ.**

**- సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చైర్పర్సన్, కౌన్సిలర్లు**



తాండూరు, జూన్ 6 (విజన్ ఆంధ్ర): డబుల్ బెడ్ రూమ్ ల లబ్ధిదారుల ఎంపికను పారదర్శకంగా చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి తెలిపారు. శనివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో తాండూరు నియోజకవర్గంలోని డబుల్ బెడ్ రూమ్ ల ఎంపిక ప్రక్రియపై జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కే. వెంకటాచారి, తాండూర్ శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాథోడ్ దశరథ సింగ్, మునిసిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ల నీరజ బాల్ రెడ్డి ల సమక్షంలో రాండమైజేషన్ ద్వారా ఇండ్ల కేటాయింపు పై కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ...తాండూర్ నియోజక వర్గంలో డబుల్ బెడ్ రూముల నిమిత్తం 8333 దరఖాస్తులు వచ్చాయని,1001 డబుల్ బెడ్ రూమ్ ల నిర్మాణాలు వివిధ దశలో ఉన్నాయన్నారు ప్రస్తుతం 581 ఇండ్లు లబ్ధిదారులకు కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఇండ్ల కేటాయింపులు ఎలాంటి అవకతవకలు తావు ర్యాండమైజేషన్ ద్వారా లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని ఆయన తెలిపారు. ర్యాండమైజేషన్ ద్వారా ఎంపికైన లబ్ధిదారుల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హత ఉన్నట్లు అయితే మాత్రమే ఇండ్ల కేటాయింపు జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అర్హత లేకుండా ఇండ్ల కేటాయింపు జరిగిందని తెలిసిన పక్షంలో ఫిర్యాదులను స్వీకరించి మరో దఫా విచారణ చేపడతామని కలెక్టర్ తెలిపారు.

## బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో బిపి, షుగర్ 69వ ప్రత్యేక క్యాంపు

బోనకల్, జూన్ 06 (విజన్ ఆంధ్ర) :మండల కేంద్రంలో బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో తూము ప్రకాశరావు జ్ఞాపకార్థం ప్రతి నెల మొదటి ఆదివారం (ది.07.06.2026న) నిర్వహించే బిపి, షుగర్ ప్రత్యేక 69 వ క్యాంపును అమరజీవి కామ్రేడ్ తూము ప్రకాశరావు భవన్ లో ఆదివారం నిర్వహిస్తున్నాం. ఈక్యాంపుకు ప్రముఖ జనరల్ వైద్యులు టి పవన్ కుమార్, ప్రముఖ క్లినికల్ కార్డియాలజిస్ట్ కిరణ్ కుమార్ గుదిగొండ, ఎస్ లావణ్యలు వైద్యసేవలు అందించున్నారన్నారు. ఈ క్యాంపుల్లో డయాబెటిక్, కిడ్నీ, సిరమ్ పరీక్షలు, బీపీ, ఇతర సాధారణ వ్యాధి పరీక్షలు నిర్వహించి, రూ 100కే నెలకు సరిపడ నాణ్యమైన మందులు పంపిణీ చేస్తారన్నారు. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 12 గంట వరకు నిర్వహించే ఈ క్యాంపును మండల ప్రజలతో పాటు పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగించుకోగలరు..

## మృతురాలి కుటుంబానికి అండగా నిలిచిన ఉప్పల వెంకటేష్

కల్వకుర్తి జూన్ 6 (విజన్ ఆంధ్ర) కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని హనుమాన్ నగర్‌కు చెందిన రామచంద్రమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఆర్థిక సహాయం అందించారు.

మృతురాలి కుటుంబ పరిస్థితిని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల వెంకటేష్ వెంటనే స్పందించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పడంతో పాటు అత్యవసర ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తమ సంఘీభావాన్ని తెలిపారు.

అదేవిధంగా కల్వకుర్తి మున్సిపల్ మాజీ బీఆర్ఎస్ అధ్యక్షుడు బావాండ్ల మధు, కౌన్సిలర్ బావాండ్ల మంజుల--మధు దంపతులు రూ.5,000 నగదు సహాయాన్ని అందించి కుటుంబానికి అండగా నిలిచారు.

ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలం,



భగత్ సింగ్, ఆర్యవైశ్య సంఘం నాయకులు గంధం కిరణ్ ప్రసాద్, దాచేపల్లి శ్రీనివాసులు, దారమోని గణేష్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు.

# నిజాంపేట్ డంపింగ్ యార్డ్‌పై అధికారుల నిర్లక్ష్యం

**రోడ్లపైకి చేరుతున్న చెత్త..**

**దుర్వాసనతో ప్రజల అవస్థలు**

**శాశ్వత పరిష్కారం చూపాలని సామాజిక కార్యకర్త ఆకుల సతీష్ డిమాండ్**

నిజాంపేట్, జూన్ 6 (విజన్ ఆంధ్ర):నిజాంపేట్ డంపింగ్ యార్డ్ సమస్యను మున్సిపల్ అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని సామాజిక కార్యకర్త ఆకుల సతీష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డ్‌లో ప్రతిరోజూ పేరుకుపోతున్న చెత్తను సకాలంలో తరలించకపోవడంతో ప్రస్తుతం చెత్త రోడ్లపైకి చేరి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందని ఆయన పేర్కొన్నారు. డంపింగ్ యార్డ్‌లోని చెత్తను జవహర్‌నగర్‌కు తరలించేందుకు ప్రతి సంవత్సరం సుమారు రూ.5 కోట్లు వ్యయం చేస్తున్నప్పటికీ, రోజువారీగా చెత్తను తరలించడంలో అధికారులు విఫలమవుతున్నారని ఆయన విమర్శించారు. ఈ నిర్లక్ష్యం కారణంగా రాకపోకలకు అంతరాయం



కలగడంతో పాటు, డంపింగ్ యార్డ్ సమీపంలోని డబుల్ బెడ్‌రూమ్ గృహాల్లో నివసిస్తున్న ప్రజలు దుర్వాసన, కాలుష్యం, ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

ఈ సమస్య పరిష్కారం కోసం గత ఐదేళ్లుగా స్థానిక ప్రజలతో కలిసి అనేకసార్లు ధర్నాలు, నిరసన కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ ఫలితాలు కనిపించలేదని ఆకుల సతీష్ ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కమిషన్ల కోసం సమస్యను కొనసాగించిందని ఆరోపించిన ఆయన, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా దీనిపై సమర్థవంతమైన చర్యలు తీసుకోవడంలో విఫలమవుతోందని విమర్శించారు. నిజాంపేట్ డంపింగ్ యార్డ్‌ను తక్షణమే జనావాసాలకు దూరంగా ఉన్న ప్రాంతానికి తరలించాలని, అది సాధ్యం కాకపోతే శాస్త్రీయ విధానంలో చెత్త నిర్వహణ చేపట్టే ఆధునిక ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే జీహెచ్ఎంసీ పరిధిలో రామ్కీ సంస్థ అమలు చేస్తున్న విధానాన్ని ఆదర్శంగా తీసుకుని, ప్రతిరోజూ ఉత్పత్తి అయ్యే సుమారు 180 టన్నుల చెత్తను అదే రోజున తరలించేలా సమర్థవంతమైన ఒప్పందాలు చేసుకోవాలని సూచించారు. సీఎంసీ కమిషనర్, జోనల్ కమిషనర్‌లు తక్షణమే జోక్యం చేసుకుని నిజాంపేట్ డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే చర్యలు చేపట్టాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. ప్రజారోగ్యం, పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా ఈ అంశాన్ని అత్యవసరంగా పరిగణించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు బయలుదేరిన సిర్గాపూర్ రైతులు

విజన్ ఆంధ్ర సిర్గాపూర్ జూన్ 6 తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా వికారాబాద్ జిల్లా కోహెడ్‌లో అంతర్గత సమీకృత పండ్ల మార్కెట్ శంకుస్థాపన కార్యక్రమం జరగనున్న నేపథ్యంలో ఈ సభకు రైతులు పెద్ద సంఖ్యలో సంఖ్యలో తరలివెళ్లారు.

వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు మద్దతుగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి మండలానికి చెందిన పలువురు రైతు ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు మరియు రైతులు హాజరయ్యారు.

## మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి కాంగ్రెస్ నాయకుల శుభాకాంక్షలు

### -వివాహ వార్షికోత్సవం సందర్భంగా మంత్రుల నివాస సముదాయంలో ఆత్మీయ కలయిక

దౌల్తాబాద్,జూన్ 6 (విజన్ ఆంధ్ర): జిల్లా ఇంచార్జ్ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి వివాహ వార్షికోత్సవం సందర్భంగా శనివారం హైదరాబాద్‌లోని మంత్రుల నివాస సముదాయంలో ఆత్మీయ వాతావరణంలో శుభాకాంక్షల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై మంత్రికి పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు. నాయకులు మంత్రి దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి కుటుంబ జీవితం ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. అలాగే ప్రజాసేవలో మంత్రి మరింత ముందుకు వెళ్లాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఐలాపురం కనకయ్య యాదవ్, వైస్ చైర్మన్ మద్దెల స్వామి, దౌల్తాబాద్ మండల అధ్యక్షుడు పడాల రాములు, రాయపోల్ మండల అధ్యక్షుడు తప్పేట సుధాకర్, టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి, యువజన నాయకులు జాల దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో జిలుగు , జనుము విత్తనాలు

గూడూరు జూన్ 6 (విజన్ ఆంధ్ర )రాజు గూడూరు, ఆగ్రో రైతు సేవ కేంద్రాల్లో అందుబాటులో జీలుగు విత్తనాలు కలవుపచ్చి ఎరువు / పచ్చిరొట్ట ఎరువు కలవుగ్రీన్ మాన్యూర్ అంటే పచ్చిగా ఉన్న మొక్కలను నేలలో కలిపి ఎరువుగా ఉపయోగించడం. సాధారణంగా జనుము, జిలుగులు, కౌపీ వంటి పంటలను పెంచి నేలలో కలుపుతారు.గ్రీన్ మాన్యూర్నేల సారాన్ని పెంచుతుందినేలలో సేంద్రియ పదార్థం పెరుగుతుంది.నత్రజని వంటి పోషకాలు పెరుగుతాయి.రసాయన ఎరువుల అవసరాన్ని తగ్గిస్తుందిముఖ్యంగా పప్పుధాన్య గ్రీన్ మాన్యూర్ పంటలు గాలిలోని నత్రజనిని నేలలో నిల్వ చేస్తాయి.నేల నిర్మాణాన్ని మెరుగుపరుస్తుందినేల మెత్తగా మారి వేర్లు బాగా పెరుగుతాయి.నీరు నిల్వ ఉండే సామర్థ్యం పెరుగుతుంది. కలుపు మొక్కలను తగ్గిస్తుందిగ్రీన్ మాన్యూర్ పంటలు వేగంగా పెరిగి కలుపును అణచివేస్తాయి.నేలలో ఉపయోగకరమైన సూక్ష్మజీవులు పెరిగి పంట ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.తదుపరి పంట దిగుబడి పెరుగుతుంది.పూలు రావడానికి ముందు 30--45 రోజుల వయసులో దున్ని నేలలో కలపడం మంచిది.వీటితోపాటుకావలిసిన పత్రాలుఆధార్ కార్డు xerox.

పట్టా పాస్ బుక్ ఇవతీశీఇ.ధర2452.50 /- 30 ఎస్త్ర జిలుగు సంచి తీసుకోవడానికి అర్హులు అని.మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్ తెలిపారు

## కూచిపూడి నృత్య ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొన్న, అలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ విజయుడు, ఐజ మున్సిపల్ చైర్మన్ సురేష్

ఐజ జూన్ 6 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం, అయిజ పట్టణ కేంద్రంలో – గద్వాల్ రోడ్డు , శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప దేవస్థానం నందు – శ్రీ కృష్ణ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన 'నాట్యమయూరి దివ్య నృత్యాలయం' ఆధ్వర్యంలో నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శన ఆహూతులను అలరించింది. గత 30 రోజులుగా నిర్వహించిన సమ్మర్ ట్రైనింగ్ క్యాంప్ ముగింపు సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి.

ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ విజయుడు, ఐజ మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ పాల్గొని, చిన్నారులను పలకరిస్తూ,అనంతరం ఈ సందర్భంగా ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ విజయుడు గారు మాట్లాడుతూ, మన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవడంలో కళల పాత్ర కీలకమని, చిన్నారుల ప్రతిభ అభినందనీయమని అన్నారు, అయిజ చైర్మన్ సీఎం సురేష్ మాట్లాడుతూ! పట్టణంలో కళాకారులను ప్రోత్సహించేందుకు తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో అయిజ మున్సిపాలిటీ కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు,పార్టీ నేతలు, స్థానిక నాయకులు, పత్రిక విలేకరులు, మీడియా మిత్రులు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు అధిక సంఖ్యలో కళాభిమానులు పాల్గొన్నారు.

## బడీడు పిల్లలందరినీ బడిలో చేర్పించండి

బోథ్, జూన్ 6. (విజన్ ఆంధ్ర) బడీడు పిల్లలందరినీ బడిలో చేర్పించడం మన అందరి బాధ్యతని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి చౌహాన్ హరీసింగ్ అన్నారు. సోనాల మండలంలోని గుర్రాల తండా గ్రామ పంచాయతీ లో శనివారం సర్పంచ్ కటారే దినేష్ సింగ్ అధ్యక్షతన జరిగిన ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రత్యేక గ్రామ సభ కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్లు నిండిన ప్రతి పిల్లవాడిని సమీపంలోని పాఠశాలలో చేర్పించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన ఉచిత విద్య, మధ్యాహ్న భోజనం, పాఠ్యపుస్తకాలు అందుబాటులో ఉంటాయని అన్నారు. వర్ష కాల ప్రారంభ నేపథ్యంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్థులకు సూచించారు. సురక్షితమైన నీటిని మాత్రమే తాగుతూ సీజనల్ వ్యాధుల నుండి కాపాడుకోవాలని తెలిపారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ పచ్చదనం పరిశుభ్రతలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కోరారు. జల సంరక్షణ, వనమహోత్సవం, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ వంటి విషయాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్



ప్రెమ్ నివాస్, డిప్యూటీ తహసీల్దార్, సర్పంచ్, ఉప సర్పంచ్, రెవెన్యూ అధికారి శ్యామ్ సుందర్, వ్యవసాయ విస్తరణ అధికారి ఉమ, ప్రధానోపాధ్యాయులు దీపక్, టీచర్ గీతావాణి, అంగన్వాడీ టీచర్, ఆశ వర్కర్ వార్డ్ మెంబర్స్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అమృత్ 2.0 పనులను వేగవంతం చేయాలి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య

బెల్లంపల్లి జూన్ 6 విజన్ ఆంధ్ర అమృత్ 2.0 పథకం కింద చేపడుతున్న పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా అదనపు కలెక్టర్ (మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్) చంద్రయ్య అధికారులను ఆదేశించారు.

శనివారం బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ దావ స్వాతి తో కలిసి ఆయన పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకుని, నాలుగు నెలల్లోగా పనులు పూర్తి చేయాలని సూచించారు. అనంతరం రైల్వే స్టేషన్ ప్రాంతంలోని ఫిల్టర్ బెడ్‌ను సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు డికొండ పద్మ, వాసు, రాజ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ నాయకులు దావ రమేష్,కె శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## జాతికుంట చెరువు పనులను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య

బెల్లంపల్లి జూన్ 6 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి పట్టణంలోని రైల్వే రడగంబాల బస్తీలో ఉన్న జాతికుంట చెరువు సుందరీకరణ పనులను జిల్లా అదనపు కలెక్టర్ (మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్) చంద్రయ్య మున్సిపల్ చైర్‌పర్సన్ దావ స్వాతీ తో కలిసి పనుల పురోగతిని సమీక్షించారు.

చెరువుకు సంబంధించిన భూములు ఆక్రమణలకు గురికాకుండా చెరువు చుట్టూ కందకం తవ్వి రక్షణ కట్ట ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. సుందరీకరణ పనులను నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్, ఇరిగేషన్ శాఖ ఈఈ, డీఈలు, వార్డు కౌన్సిలర్ కాంపల్లి రాజం, కాంగ్రెస్ నాయకులు దావరమేష్, కంకటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారమే లక్ష్యంగా వార్డు సభలు

మందమర్రి, విజన్ ఆంధ్ర (జూన్ 6) : ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం వార్డు సభలను ఏర్పాటు చేసినట్లు క్యాతన్ పల్లి మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ తెలిపారు. శనివారం క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల్లో వేరువేరుగా వార్డు సభలను నిర్వహించారు. వార్డులలో నెలకొన్న సమస్యలపై ప్రజలు మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లి వినతి పత్రాలను అందించారు. పట్టణ ఎస్సై జాడి శ్రీధర్,చైర్ పర్సన్ గోడిసెల సంధ్యారాణి, వైస్ చైర్ పర్సన్ మిట్టపల్లి సరిత,ఆయా వార్డుల కౌన్సిలర్లు,మున్సిపల్ అధికారులు,సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.



## గ్రామ పరిసరాలను శుభ్రంగా ఉంచుకుందాం ఆరోగ్యంగా జీవిద్దాం

### మాలపల్లి గ్రామ సర్పంచ్ వెన్న స్వర్ణలతరాజు

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జూన్ 6 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం మాలపల్లి గ్రామ శుభ్రత మన బాధ్యత పరిసరాలను శుభ్రంగా ఉంచుకుందాం ఆరోగ్యంగా ఆనందంగా జీవిద్దామని గ్రామ సర్పంచ్ వెన్న స్వర్ణలతరాజు అన్నారు.ఈ సందర్భంగా మాలపల్లి గ్రామంలో సర్పంచ్అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ప్రత్యేక అధికారిని మండల ఎంఈఓ మనీల పంచాయతీ కార్యదర్శి దివ్య గ్రామ పంచాయితీ పాలకవర్గ సభ్యులు అంగన్వాడి టీచర్. ఆశా వర్కర్. ఫీల్డ్ అసిస్టెంట్. రేషన్ డీలర్ హాజరయ్యారు. అనంతరం గ్రామస్తులు పాల్గొని పలు అంశాలపై తీర్మానం చేశారు. గ్రామంలో ఒరిగినవి, ఇరిగినవి కరెంటు స్తంబాలు,మురికి కాలువలు బాగుచేయట,స్మశాన వాటికలో జంగల్ కటింగ్ క్లీన్ చేయడం,పోచమ్మ గుడి దగ్గరి కిందికుంట కట్టమీద చెట్లు క్లియర్ చేయాట,ఇతర గ్రామ పలు అంశాలపై తీర్మానాలు చేశారు.ప్రతి పనిని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో విజయవంతం చేద్దామని సర్పంచ్ తెలిపారు.

## బొక్కల గుట్టలో గ్రామసభ బహిష్కరణ

మందమర్రి,విజన్ ఆంధ్ర (జూన్ 6) : మండలంలోని బొక్కల గుట్ట గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన గ్రామ సభను వార్డు సభ్యులు, గ్రామస్థులు బహిష్కరించారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం నిధులు కేటాయించినప్పటికీ సంబంధించిన పనులు చేపట్టడం లేదంటూ నిరసన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా బొక్కల గుట్ట గ్రామంలో అభివృద్ధి పనులు జరిగేలా మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రత్యేక చొరవ చూపాలని గ్రామస్థులు కోరారు.

## మహిళల భద్రత సైబర్ నేరాలపై అవగాహన

బెల్లంపల్లి, జూన్ 6 విజన్ ఆంధ్ర : ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 5వ వార్డు అంబేద్కర్ రడగంబాల బస్తీలో శనివారం మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, గంజాయి వంటి మాదకద్రవ్యాల దుష్పరిణామాలు, రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కార్యక్రమంలో

జాయింట్ కలెక్టర్ చంద్రయ్య, రూరల్ సీఐ హానోక్, , మున్సిపల్ చైర్మన్,మున్సిపల్ కమిషనర్, స్థానిక కౌన్సిలర్, టూ టౌన్ ఎస్సై సీహెచ్ కిరణ్ కుమార్ పాల్గొని వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు

మహిళల రక్షణకు సంబంధించిన చట్టాలపై అవగాహన పెంచుకోవాలని, సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గంజాయి వినియోగం యువత భవిష్యత్తును దెబ్బతీస్తుందని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి, స్థానిక కౌన్సిలర్ గోగర్ల స్వప్న, మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్, నాయకులు దావరమేష్, కంకటి శ్రీనివాస్, దామెర శ్రీనివాస్, బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా'సమస్యల పరిష్కారానికే ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక-ఎంపీడీవో

యాదాద్రి జూన్ 06 వలిగొండ (విజన్ ఆంధ్ర) రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక పంచాయతీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికేనని వలిగొండ మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి జలంధర్ రెడ్డి అన్నారు.శనివారం వలిగొండ మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం గ్రామపంచాయతీలో గ్రామ సభ నిర్వహించి ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అధికారులు, ప్రజాప్రతినిధులు అవగాహన కల్పించారు.అనంతరం గ్రామ పంచాయతీలో ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత ఆర్టీసీ ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి, పెంచిన పింఛన్ల పథకాలపై గ్రామస్తులకు సమగ్రంగా అవగాహన కల్పించారు. గ్రామాల్లో సమస్యలు ఉంటే సభలో తమ దృష్టికి.తీసుకురావాలని,లబ్ధిదారులకు పింఛన్లు, ఇతరత్రా సమస్యలుంటే దరఖాస్తు చేసుకుంటే 99 రోజుల ప్రణాళికలో భాగంగా వాటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు ఈ గ్రామ సభలో డిప్యూటీ తహసిల్దార్ పల్లవి వ్యవసాయ అధికారి అంజనీ దేవి ఆర్ బ్ల్యూఎస్ ప్రశాంత్ కుమార్ జిపిఓ అండాలు స్థానిక సర్పంచ్, రాపోలు గోపి ఉ



ప సర్పంచ్ రావుల ధనమ్మ పద్మారెడ్డి.జిపి కార్యదర్శి అపర్ణ వార్డు మెంబర్లు బాలగోని నరసింహ దంతూరి జ్యోతి కోనపూరి శ్రీశైలం రాపోలు మల్లేష్ ఏఎన్ఎం ఊదరి లక్ష్మి అంగన్వాడి టీచర్ రాపోలు సునీత ఆశా కార్యకర్త పాలోజు సంతోష లైన్మెన్ వేణు వెల్ఫేర్ అశోక్ గ్రామ నాయకులు కొమురెల్లి సంజీవరెడ్డి పాలోజు రాజయ్య గోద అచ్చయ్య దంతూరి యాదయ్య దంతూరి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మున్సిపల్ వార్డుల్లో ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**- 16 లక్షలతో సులభ్ కాంప్లెక్స్ నిర్మాణానికి భూమి పూజ చేసిన వెడ్మ భోజ్జు**

**- ఖానాపూర్ ని ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దుదాం -వెడ్మ బొజ్జు పటేల్**

ఖానాపూర్, జూన్ 06, (విజన్ ఆంధ్ర) : ఖానాపూర్ మున్సిపాలిటీ వార్డుల్లో ఈరోజు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వెడ్మ బోజ్జు పటేల్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోజ్జు మాట్లాడుతూ ఖానాపూర్ మున్సిపాలిటీ నీ ప్లాస్టిక్ రహితంగా మార్చడంలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమైంది, రోజు వారి సరుకులను తెచ్చే మహిళలు ప్లాస్టిక్ కవర్స్ లో కాకుండా ఇంటి నుండే జుట్ బ్యాగ్స్ తీసుకెళ్తే ఇది సాధ్యం అన్నారు. మహిళా సంఘాల ద్వారా జుట్ బ్యాగ్స్ పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. మహిళా సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు, మీ ఇంటికి వచ్చే ప్రతి సంక్షేమ పథకాన్ని రేవంత్ అన్న కానుకగా భావించాలి. ఖానాపూర్ మున్సిపాలిటీకి 500 ఇందిరమ్మ ఇండ్లు



మంజూరు కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే బోజ్జు హామీ ఇచ్చారు. ఎవరు అధైర్య పడొద్దు కాంగ్రెస్ ప్రభుత్వం మీకు అండగా నిలుస్తుంది. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులది, అధికారులది అన్నారు. అనంతరం ఖానాపూర్ ఆర్టీసీ బస్ స్టేషన్ వద్ద మున్సిపల్ ఆధ్వర్యంలో ప్రజల సౌకర్యార్థం 16 లక్షలతో సులభ్ కాంప్లెక్స్ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే వెడ్మ బోజ్జు పటేల్. త్వరతిగతిన నాణ్యతతో నిర్మాణం పూర్తి చేయాలనీ సూచించారు.

## మర్పల్లిలో మయూరి హోటల్‌లో అగ్నిప్రమాదం

### సకాలంలో చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది.. తప్పిన భారీ ప్రమాదం

మర్పల్లి, జూన్ 6 (విజన్ ఆంధ్ర ): వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రంలో శనివారం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. మండల కేంద్రంలోని రైల్వే గేట్ దాటి బుదేరా వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న మయూరి హోటల్‌లో అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు.రేకుల హోటల్ నుంచి భారీగా పొగలు, మంటలు ఎగసిపడటాన్ని గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి సకాలంలో చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఫైర్ ఇంజన్ సాయంతో మంటలను అదుపులోకి తీసుకువచ్చి మరింత విస్తరించకుండా అరికట్టారు.హోటల్ చాలా రోజులుగా మూతబడి ఉండటంతో ఘటన సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడం వల్ల ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. దీంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. అగ్నిప్రమాదం కారణంగా హోటల్‌లోని ఫర్నిచర్, విద్యుత్ సామగ్రి, ఇతర వస్తువులు దెబ్బతిన్నట్లు ప్రాథమికంగా తెలుస్తోంది.షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి ఉండొచ్చు లేదా ఎవరైనా ఆకతాయిలు కావాలని నిప్పంటించారని



అనుమానిస్తున్నప్పటికీ, అధికారికంగా నిర్ధారణ కావాల్సి ఉంది.అగ్నిమాపక శాఖ అధికారులు కూడా భవనాన్ని పరిశీలించి మంటలు ఎలా వ్యాపించాయనే దానిపై విచారణ చేపట్టారు. ఈ ఘటనలో జరిగిన ఆస్తి నష్టంపై అంచనా వేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

స్థానికుల అప్రమత్తత, అగ్నిమాపక సిబ్బంది వేగవంతమైన స్పందన వల్ల పెద్ద ప్రమాదం తప్పిందని ప్రజలు అభిప్రాయపడ్డారు. హోటల్ పరిసర ప్రాంతాల్లో ఉన్న వ్యాపార సంస్థలకు మంటలు వ్యాపించి ఉంటే భారీ నష్టం సంభవించే అవకాశముందని స్థానికులు పేర్కొన్నారు.



# ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

యాదాద్రి జూన్ 06 వలిగొండ (విజన్ ఆంధ్ర) ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య జన్మదిన వేడుకల్లో వలిగొండ మండలం రెడ్లరేపాక మాజీ సర్పంచ్ మాద శంకర్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు పాల్గొని శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మైనార్టీ సెల్ మండల నాయకులు మహమ్మద్ జానీ. ఎన్ఎస్ యుఐ భువనగిరి టౌన్ కార్యదర్శి మహమ్మద్ అబీద్ తదితరులు పాల్గొన్నారు

# చిప్ప విజయలక్ష్మి స్మారకార్థం అన్నదానం

## పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ దావ స్వాతి

బెల్లంపల్లి, జూన్ 6 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి సీపీఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ చిప్ప నర్సయ్య సతీమణి, దివంగత చిప్ప విజయలక్ష్మి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు శనివారం పట్టణంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి బెల్లంపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ దావ స్వాతి ముఖ్య అతిథిగా హాజరై అన్నదాన పంపిణీలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సమాజ సేవలో భాగంగా నిర్వహించే అన్నదాన కార్యక్రమాలు ఎంతో ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. దివంగత విజయలక్ష్మి జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు చేపట్టిన ఈ సేవా కార్యక్రమాన్ని అభినందించారు.

కార్యక్రమంలో బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కారుకూరి రామచందర్, కౌన్సిలర్ మత్తమరి రాయమల్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దావరమేష్? మాజీ కౌన్సిలర్ నీలి కృష్ణ, నాయకులు రేగుంట రాజలింగు, కాసర్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రీ-ప్రైమరీ పాఠశాలల నియామకాలకు దరఖాస్తుల ఆహ్వానం

చేవెళ్ల, జూన్ 06 (విజన్ ఆంధ్ర): చిన్నారులకు నాణ్యమైన ప్రాథమిక విద్య అందించేందుకు ప్రభుత్వం చేవెళ్ల మండలంలోని బాలురు ప్రాథమిక పాఠశాల--చేవెళ్ల, ఊరేళ్ల, తల్లారం, తంగడపల్లి పాఠశాలలను ప్రీ-ప్రైమరీ కేంద్రాలుగా ఎంపిక చేసినట్లు మండల విద్యాధికారి ఎల్. పురందాస్ తెలిపారు. శనివారం ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం, బోధకులు, ఆయా పోస్టులకు ఈ నెల 8వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు చేవెళ్ల మండల విద్యా వనరుల కేంద్రంలో దరఖాస్తులు సమర్పించాలని కోరారు. అభ్యర్థుల వయస్సు 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలన్నారు. బోధకుల పోస్టుకు ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత ధ్రువపత్రం, ఆధార్ కార్డు, నివాస ధ్రువీకరణ పత్రం, బోనాఫైడ్ ధ్రువపత్రం, పాస్‌పోర్టు పరిమాణ ఫొటో జతచేయాలని, ఆయా పోస్టుకు ఏడో తరగతి ఉత్తీర్ణతతో పాటు ఆధార్ కార్డు, నివాస ధ్రువీకరణ పత్రం, బోనాఫైడ్ ధ్రువపత్రం, పాస్‌పోర్టు పరిమాణ ఫొటో సమర్పించాలని మండల విద్యాధికారి ఎల్. పురందాస్ తెలిపారు.



# అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన పెంపొందించుకోవాలి

## ఎస్ఎఫ్‌వో రవీందర్ రెడ్డి

చేవెళ్ల, జూన్ 06 (విజన్ ఆంధ్ర): అగ్నిప్రమాదాల సమయంలో అప్రమత్తంగా వ్యవహరించి, ప్రాథమిక అగ్నిమాపక పద్ధతులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎస్ఎఫ్‌వో రవీందర్ రెడ్డి అన్నారు. శనివారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలో అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక సిబ్బంది ప్రత్యక్ష డెమో ద్వారా మంటలను ఎలా అదుపులోకి తీసుకురావాలో వివరించి చూపించారు. చిన్నపాటి ప్రమాదాలను సరైన పరికరాలతో వెంటనే నియంత్రిస్తే పెద్ద ప్రమాదాలను నివారించవచ్చని రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో భయాందోళనలకు గురికాకుండా సూచించిన విధానాలను పాటించాలని సూచించారు. బ్యాంకు సిబ్బందికి అగ్నిమాపక పరికరాల వినియోగంపై ప్రత్యక్ష ప్రదర్శన నిర్వహించి



అవసరమైన సూచనలు అందించారు. కార్యక్రమంలో ఫైర్ ఫైటర్ యు. గోపాల్, బి.శివుడు, బ్యాంకు మేనేజర్, సిబ్బంది పాల్గొన్నారు.

# హుస్నాబాద్ పట్టణ ఏబీవీపీ నూతన కమిటీ ఏర్పాటు

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జూన్ 6 : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి నూతన నగర కమిటీని ప్రకటించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏబీవీపీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు, ఉమ్మడి మెదక్ జిల్లా విభాగ్ కన్వీనర్ సావుల ఆదిత్య హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గత 77 సంవత్సరాలుగా ఏబీవీపీ జాతీయ పునర్నిర్మాణ లక్ష్యంతో విద్యార్థి, సమాజ సేవలో ముందంజలో నిలుస్తోందని పేర్కొన్నారు. జాతీయ భావాలతో దేశసేవ చేయడంతో పాటు విద్యారంగ సమస్యల పరిష్కారానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం హుస్నాబాద్ నూతన నగర కమిటీని ప్రకటించారు. నగర కార్యదర్శిగా బత్తుల రాజును నియమించగా, నగర ఉపాధ్యక్షులుగా బత్తుల సంతోష్, అంజి, సంయుక్త కార్యదర్శులుగా అరుణ్, రంజిత్ ఎన్నికయ్యారు. మహిళా కన్వీనర్‌గా శిరీష, మహిళా కో-కన్వీనర్‌గా హాసిని, ఎస్ఎఫ్‌డీ కన్వీనర్‌గా శశికుమార్, ఎస్ఎఫ్ఎస్ కన్వీనర్‌గా సందీప్, ఖేల్ కన్వీనర్‌గా



పూర్ణచందర్, మిషన్ సాహసి కన్వీనర్‌గా అశ్విని, మిషన్ సాహసి కో-కన్వీనర్‌గా ప్రసన్న, సోషల్ మీడియా కన్వీనర్‌గా చరణ్‌ను నియమించారు. ఈ కార్యక్రమంలో జిల్లా హాస్టల్స్ కన్వీనర్ రాజేష్, చరణ్‌తో పాటు పలువురు విద్యార్థులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెత్తను వేరుచేసి మున్సిపల్ వాహనాలకు అందించాలి

## - హుస్నాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జూన్ 6 సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో శనివారం రోజున ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 2,11,13,15,18 వార్డులలో వార్డు కౌన్సిలర్ల అధ్యక్షతన మున్సిపల్ అధికారులు వార్డు సభలు నిర్వహించారు. ఈ వార్డు సభలకు ముఖ్యఅతిథిగా పురపాలక సంఘ చైర్పర్సన్ దండి లక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా వార్డు సభలు నిర్వహించిన అనంతరం రోడ్లను శుభ్రపరచడం, డ్రైనేజీలు క్లీన్ చేయడం, మొక్కలు నాటడం,స్ప్రే చేయించడం, బ్లీచింగ్ చల్లించడం లాంటి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ వ్యక్తిగత శుభ్రత తో పాటు పట్టణ పరిశుభ్రత కోసం భాగస్వాములు కావాలని, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ ప్రకారం చెత్తను నాలుగు రకాలుగా వేరు చేసి పురపాలక సంఘ వాహనానికి అందించాలని,వవార్డు సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని



రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గౌడ్ , వైస్ చైర్ పర్సన్ చిత్తారి పద్మ , కౌన్సిలర్లు బూరుగు లత, పూదరి వరప్రసాద్,బొల్లి శ్రీనివాస్,ఆకుల రజిత,వాల సుప్రజ,మున్సిపల్ అధికారులు,జవాన్ లు మెప్మా రిసోర్స్ పర్సన్స్,ఆశా వర్కర్ లు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రైనేజీ లీకేజీతో సీపీఐ కాలనీవాసుల అవస్థలు

చేవెళ్ల, జూన్ 06 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డు సీపీఐ కాలనీలో బీసీ హాస్టల్ రోడ్డులో డ్రైనేజీ పైప్‌లైన్ దెబ్బతినడంతో మురుగునీరు బయటకు ప్రవహిస్తోంది. దీంతో పరిసర ప్రాంతమంతా తీవ్ర దుర్వాసన వ్యాపించి కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. మురుగువాసన ఇళ్లలోకి చేరడంతో సాధారణ జీవనం సైతం కష్టంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భోజనం చేయడం కూడా ఇబ్బందిగా మారుతోందని స్థానికులు వాపోతున్నారు. సమస్యపై పలుమార్లు పురపాలక కార్యాలయ అధికారులకు, సంబంధిత సిబ్బందికి ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఆరోపించారు. ప్రజారోగ్యానికి ముప్పుగా మారుతున్న ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని అధికారులు వెంటనే స్పందించాలని కోరుతున్నారు. దెబ్బతిన్న డ్రైనేజీ పైప్‌లైన్‌ను అత్యవసరంగా మరమ్మతులు చేసి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేశారు.



# విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

## -- ఏసిపి భీమ్ శర్మ

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 06, (విజన్ ఆంధ్ర): విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని స్టేషన్ ఘన్‌పూర్ ఏసిపి భీమ్ శర్మ అన్నారు. శనివారం మున్సిపల్ పరిధి శివునిపల్లిలోని హాని కంప్యూటర్ ఎడ్యుకేషన్ లో శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. అనంతరం హాని కంప్యూటర్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నీల రాకేష్ ను అభినందించారు. ఈసందర్భంగా ఏసిపి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటుగా కంప్యూటర్ పరిజ్ఞానాన్ని కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హనీ కంప్యూటర్ ఎడ్యుకేషన్ చైర్మన్ నీల వెంకటేశ్వర్లు, కంప్యూటర్ ట్రైనర్స్ సంధ్య, చందర్, కట్ల సదానందం, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం అమలు చేయాలి

## - సమతా సైనిక్ దళ్ నాయకుడు మాచన్ పల్లి రామచందర్



చేవెళ్ల, జూన్ 05 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల కో – ఆపరేటివ్ సొసైటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల్లో అన్ని వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పిస్తూ సామాజిక న్యాయాన్ని అమలు చేయాలని చేవెళ్ల సమతా సైనిక్ దళ్ నాయకులు మాచన్ పల్లి రామచందర్ కోరారు. శనివారం ఆయన 'విజన్ ఆంధ్ర'తో మాట్లాడుతూ... చైర్మన్ పదవి జనరల్ వర్గానికి కేటాయించబడిన నేపథ్యంలో, గతంలో బీసీ వర్గానికి దక్కిన వైస్ చైర్మన్ పదవిని ఈసారి ఎస్సీ వర్గానికి కేటాయించడం సముచితమని ఆయన అన్నారు. సహకార సంఘాల పాలకవర్గాల్లో అన్ని వర్గాలకు అవకాశాలు కల్పించినప్పుడే సామాజిక సమతుల్యత సాధ్యమవుతుందని తెలిపారు. అణగారిన వర్గాలకు నాయకత్వ అవకాశాలు కల్పించడం ద్వారా వారి అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని రామచందర్ అభిప్రాయపడ్డారు. కో – ఆపరేటివ్ సొసైటీ ఎన్నికల్లో సామాజిక న్యాయం, సమాన అవకాశాల సూత్రాలను పరిగణనలోకి తీసుకుని నిర్ణయాలు తీసుకోవాలని సంబంధిత ప్రజాప్రతినిధులు, సభ్యులను ఆయన కోరారు.

# మండల విద్యాశాఖ దరఖాస్తులకు ఆహ్వానం



భీమదేవరపల్లి (విజన్ ఆంధ్ర) జూన్6 : భీమదేవరపల్లి మండలం లోని ప్రీ ప్రైమరీ తరగతుల మంజూరైన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గౌరవ వేతనం ప్రాతిపదికన ఆయా, ఇన్ స్ట్రక్టర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి ఎం సునీత రాణి తెలిపారు ఆసక్తి గల అభ్యర్థులు జూన్ 8 2026 వరకు సంబంధిత పాఠశాలలో నిర్ణీత దరఖాస్తు ఫారం తో పాటు అవసరమైన ధ్రువపత్రాలు సమర్పించాలని సూచించారు దరఖాస్తు స్వీకరణ కోసం ప్రతి పాఠశాలలో ఒక ఉపాధ్యాయులు అందుబాటులో ఉండాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించినట్లు తెలిపారు స్వీకరించిన దరఖాస్తులను జూన్ 9న మండల విద్యాశాఖ కార్యాలయానికి సమర్పించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు ఎంపికలో ముందుగా సంబంధిత గ్రామం లేదా ఆవాసానికి చెందిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని అనంతరం మండలంలోని ఇతర గ్రామాల అభ్యర్థులను పరిగణలోకి తీసుకుంటామని పేర్కొన్నారు ప్రీ ప్రైమరీ పాఠశాలలు మండల పరిషత్ భీమదేవరపల్లి, మండల పరిషత్ గంగిరెద్దుల కాలనీ భీమదేవరపల్లి పాఠశాలలు అర్హత కలిగిన అభ్యర్థులు నిర్ణిత గడువులోగా సంబంధిత పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి ఎం సునీతారాణి కోరారు

# పర్యావరణ కాలుష్యంపై ప్రజల్లో అవగాహన

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జూన్ 6, (విజన్ ఆంధ్ర ప్రతినిధి) : 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా, ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల కలిగే పర్యావరణ కాలుష్యంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కూకట్‌పల్లి, సమతా నగర్ ప్రాంతంలో ప్లాస్టిక్ లిట్టర్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు.

ఈ ర్యాలీలో రిషి యూబీఆర్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాల దుష్ప్రభావాలు, పర్యావరణ పరిరక్షణ అవసరం, పరిశుభ్రమైన పరిసరాల నిర్వహణ, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాల్సిన అవసరంపై ప్రజలకు అవగాహన కల్పించారు.

పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ కాలుష్య నియంత్రణ, ప్రజల్లో పర్యావరణ చైతన్యం పెంపొందించేందుకు తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి నిరంతరం కృషి చేస్తోంది.

ర్యాలీలో కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థినులు తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ,మేడ్చల్ ప్రాంతీయ కార్యాలయం అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది విద్యార్థినులు పాల్గొని పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని ప్రజలకు చేరవేశారు.

# కో – ఆప్షన్ పదవులకై దరఖాస్తుల వెల్లువ

మందమర్రి, విజన్ ఆంధ్ర (జూన్ 6 ) : మండలంలోని క్యాతన్ పల్లి మున్సిపాలిటీలో ఇప్పుడు కో – ఆప్షన్ ఎన్నిక,పదవుల కొరకు దరఖాస్తుల నమోదు ప్రక్రియ హోరా హోరీగా సాగుతుంది. ఉన్న నాలుగు పదవుల కోసం ఎక్కువ దరఖాస్తులు రావడంతో ఆశావాహుల్లో మరింత ఉత్కంఠ నెలకొంది. ఆ నాలుగు పదవులను ఎలాగైనా సాధించుకోవాలనే గట్టి పట్టుదలతో బీఆర్ఎస్,సీపీఐ కలిసి పోటీ పడుతుంది. ఈ క్రమంలోనే అధికార పార్టీకి చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు సైతం కో – ఆప్షన్ దరఖాస్తు చేసుకోవడంతో అసలు చిక్కు ముడి ఇక్కడే పడింది. ఎవరికి ఆ పదవులు దక్కుతాయన్న ఆరాటం ఇప్పుడు పోరాటంగా మారింది. ఎక్కడ చూసినా ఇప్పుడు ఆ నాలుగు ఆప్షన్ పదవుల కోసం చర్చ నడుస్తుంది. అయితే అధికార పార్టీ మాత్రం ఎలాగైనా సాధించాలనే దృఢ సంకల్పంతో అనేక వ్యూహాలు రచిస్తున్నారు. మొత్తంగా 22 మంది కౌన్సిలర్ సభ్యులు ఉండగా రెండు ఎక్స్ అఫీషియో ఓట్లతో కలిపి 24 కానుంది. కాంగ్రెస్ స్పీడ్ పెంచడంతో బీఆర్ఎస్ ఆశావాహులకు మనసున పట్టడం లేదు. అనుకున్న వాటికన్నా ఎక్కువగా దరఖాస్తులు రావడంతో ఓటింగ్ ప్రక్రియ జరుగుతుంది ఈ క్రమంలోనే ఎవరు ఎవరికి ఓటు వేస్తారో..? అర్థం కాని పరిస్థితులు నెలకొన్నాయి. ఇప్పటికే బీఆర్ఎస్,సీపీఐ,కాంగ్రెస్ నేతలు ఎవరికి వారే తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఆ ప్రయత్నాలతో అధికార పార్టీ కాంగ్రెస్ కు ఈ సారి కలిసి వస్తుందా..? లేదా బీఆర్ఎస్,సీపీఐ కైవసం చేసుకుంటారా అనేది కాస్త వేచి చూడాల్సిన అంశంగా చెప్పవచ్చు.

**కో – ఆప్షన్ సరే..మరి (మా) ఆప్షన్..?**

నాలుగు కో – ఆప్షన్ ఎన్నిక, పదవుల కోసం పోటీ పడుతున్న అభ్యర్థులకు గెలిచిన కౌన్సిలర్లు ఓటింగ్ రూపంలో మద్దతు ఇవ్వాల్సి ఉంది. అయితే మీ కో – ఆప్షన్ కోసం ఓటు వేస్తాం మరి (మా) ఆప్షన్ ఏమిటి..? అని నిర్మొహమాటంగా అడగడంతో ఆశావహులు కాస్త ఆలోచనల్లో పడ్డారు. మీకు ఓటు వేస్తాం..కానీ మాకు చేతి ఖర్చుల కోసం ఇవ్వాల్సిందే అనే ఆ మాటలు వారిని మరింత బలవంతులను చేశాయి. ఇప్పటికే ఈ పైసల వ్యవహారం ఆ పార్టీ వర్గాల్లో తీవ్ర చర్చలకు దారి తీస్తున్నాయి. అంతేకాకుండా తీవ్ర అసంతృప్తి సైతం వ్యక్తం అవుతుంది. చైర్ పర్సన్,వైస్ చైర్ పర్సన్ కొరకు కష్టపడి సాధించుకుంది కొందరైతే, పైసల కోసం ఆరాటపడుతుంది ఇంకొందరు అన్న చందంగా పరిస్థితులు మారాయన్న అభిప్రాయం పార్టీ వర్గాల్లో వ్యక్తం అవుతుంది. మరి ఆ నాలుగు కో – ఆప్షన్ పదవులు ఎవరి సొంతం అవుతాయో..?

# జిల్లాలో వ్యవసాయ జీవవైవిధ్య పరిరక్షణకు ప్రత్యేక కార్యాచరణ

## - సిరిధాన్యాల ప్రోత్సాహానికి కలెక్టర్ ప్రతీక్ జైన్ భరోసా

## - డి.డి.ఎస్ ఆధ్వర్యంలో "మెరుగైన వ్యవసాయ జీవవైవిధ్యం" ప్రాజెక్ట్ ప్రారంభ కార్యశాల

జహీరాబాద్ జూన్ 6 (విజన్ఆంధ్ర) : సంగారెడ్డి జిల్లాలో వ్యవసాయ జీవవైవిధ్య పరిరక్షణ, సిరిధాన్యాల (మిల్లెట్స్) ప్రోత్సాహం, సహజ వనరుల సుస్థిర వినియోగం, రైతుల జీవనోపాధి మెరుగుదలకు ఉద్దేశించిన "సంగారెడ్డి జిల్లాలో మెరుగైన వ్యవసాయ జీవవైవిధ్యం" ప్రాజెక్ట్ ప్రారంభ కార్యశాల శనివారం డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ (డి.డి.ఎస్), డి.డి.ఎస్ కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ ప్రతీక్ జైన్, ఐఏఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రైతుల సమస్యలపై స్పందించిన కలెక్టర్ : సంగం మహిళలు, రైతులు తమ అనుభవాలు, సమస్యలు, సూచనలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన ఓర్పుగా ఆలకించి సంబంధిత శాఖల ద్వారా పరిష్కార చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. జిల్లాలో సిరిధాన్యాల ఉత్పత్తి, సాగు విస్తీర్ణం, మార్కెటింగ్ అవకాశాలపై అధికారులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. మహిళల రిటైల్ యూనిట్‌కు ప్రోత్సాహం : మహిళా సంఘాలు ముందుకు వచ్చి సంగారెడ్డిలో సిరిధాన్యాలు, విలువ ఆధారిత ఉత్పత్తుల విక్రయ కేంద్రం ఏర్పాటు చేస్తే దానిని ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. మహిళలు తయారు చేసే ఉత్పత్తులను కొనుగోలు చేసి ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు. ప్రదర్శన స్టాల్ సందర్శన : కార్యక్రమం అనంతరం డి.డి.ఎస్ -కేవీకే ప్రదర్శన స్టాల్‌ను సందర్శించిన కలెక్టర్, సహజ వ్యవసాయ పద్ధతులు, జీవవైవిధ్య పరిరక్షణ చర్యలు, సిరిధాన్యాల విలువ ఆధారిత ఉత్పత్తులపై శాస్త్రవేత్తలతో చర్చించారు. సంగం మహిళల కృషిని అభినందించారు. ఉపాధి హామీ పథకంలో అవకాశాలు : డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం. జ్యోతి మాట్లాడుతూ... మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా వ్యవసాయ చెరువులు, భూసంరక్షణ పనులు, సహజ వనరుల అభివృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నాయని తెలిపారు. పథకాల వినియోగంపై అవగాహన : వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు ఆయిల్ పామ్ సాగు విస్తరణ, అజోల్లా యూనిట్లు, తోటల అభివృద్ధి, నీటి వినియోగ సామర్థ్య పెంపు, ఉద్యాన శాఖ సబ్సిడీ పథకాలపై రైతులకు అవగాహన కల్పించారు. డి.డి.ఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. దివ్య వెలుగూరి, డి.డి.ఎస్ -కేవీకే సీనియర్ సైంటిస్ట్ మరియు హెడ్ డా. సి. వర ప్రసాద్, డా. వల్లి మాణిక్యం తదితరులు ప్రాజెక్ట్ లక్ష్యాలు, జీవవైవిధ్య పరిరక్షణ అవసరం, రైతుల భాగస్వామ్యంపై వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖల ప్రతినిధులు, అభివృద్ధి భాగస్వామ్య సంస్థలు, డి.డి.ఎస్ సంగం మహిళలు, రైతులు, డి.డి.ఎస్ -కేవీకే శాస్త్రవేత్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా అనాధ ఆశ్రమాలను నిర్వహిస్తే కఠిన చర్యలు

**-మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా రిజిస్ట్రేషన్ పొంది ఉండవలెను.**

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జూన్ 6, (విజన్ ఆంధ్ర ప్రతినిధి):బాలల న్యాయ చట్టం 2015 ప్రకారం 0 నుండి 18 సంవత్సరాల లోపు బాల బాలికలకు ఆశ్రయం కల్పిస్తున్నటువంటి ప్రతి అనాధ శరణాలయం, స్వచ్ఛంద సంస్థ తప్పనిసరి గా మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ పొంది ఉండవలెను. పిల్లలకు ఆశ్రమం కల్పిస్తూ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ పొందనటువంటి అనాధ శరణాలయం స్వచ్ఛంద సంస్థలపై బాలల న్యాయ చట్టం 2015 సెక్షన్ 42 ప్రకారంగా ఒక సంవత్సరం జైలు శిక్ష లక్ష రూపాయల వరకు జరిమానా విధించడం జరుగుతుందని. కావున మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో ఏదైనా అనాధ శరణాలయం, బాలలకు ఆశ్రయం కల్పిస్తూ ఇప్పటివరకు రిజిస్ట్రేషన్ చేయించుకోనట్లయితే, వెంటనే సంబంధిత మహిళా శిశు సంక్షేమ శాఖ వారిని సంప్రదించి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ పొందవలసిందిగా జిల్లా సంక్షేమ అధికారిని శారద ఒక ప్రకటనలో తెలిపారు .జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, పోలీస్ శాఖ వాళ్ళ సహాయంతో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో రిజిస్ట్రేషన్ అయిన అన్ని స్వచ్ఛంద సంస్థలను అనాధ ఆశ్రయాలను పరిశీలన చేయడం జరుగుతుందని.అదే సమయంలో అనుమతులు లేకుండా నడిపిస్తున్నటువంటి అనాధ ఆశ్రమాలను గుర్తిస్తూ వాటిపైన కూడా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇట్టి విషయంపై మరిన్ని వివరాలు కొరకు బాల రక్ష భవన్ కోఆర్డినేటర్ లేదా, జిల్లా బాలల రక్షణ సంరక్షణ అధికారి ని ఈ క్రింది నెంబర్లకు సంప్రదించాల్సిందిగా కోరారు.సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: 82478 14647, 8520043943.

## 112 అత్యవసర కాల్‌తో యువకుడి ప్రాణం కాపాడిన పోలీసులు

**- కుటుంబ కలహాల నేపథ్యంలో ఆత్మహత్యాయత్నం**

**-- సకాలంలో స్పందించి కౌన్సెలింగ్ నిర్వహించిన**

**- జహీరాబాద్ రూరల్ పోలీసులు**

జహీరాబాద్ జూన్ 06 (విజన్ఆంధ్ర) : ఝరాసంగం మండల పరిధిలోని పొట్పల్లి గ్రామానికి చెందిన గంగారం అశోక్ (34) కుటుంబ కలహాల కారణంగా ఆత్మహత్యకు యత్నిస్తున్నాడనే సమాచారం పోలీస్ అత్యవసర సేవ 112కు అందింది. సమాచారం అందుకున్న వెంటనే స్పందించిన జహీరాబాద్ రూరల్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని అశోక్‌ను సురక్షితంగా కాపాడారు. అనంతరం అతన్ని పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి ఎస్సై కాశీనాథ్ సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలతో మాట్లాడి సమస్యను పరిష్కరించే దిశగా సూచనలు చేశారు. అనంతరం అశోక్‌ను గ్రామ పెద్దలకు అప్పగించారు. సకాలంలో స్పందించి ఒక ప్రాణాన్ని కాపాడిన జహీరాబాద్ రూరల్ పోలీసుల సేవలను గ్రామస్తులు అభినందించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు నిర్భయంగా 112 సేవలను వినియోగించుకోవాలని పోలీసులు సూచించారు.

# ధర్మ రక్షణ కోసమే రథయాత్ర..!

**- అవధూత గిరి మహారాజ్**



జహీరాబాద్ జూన్ 06 (విజన్ ఆంధ్ర): సనాతన ధర్మ రక్షణ, దేవాలయాల పరిరక్షణ లక్ష్యంగా తెలుగు రాష్ట్రాల్లో "ఆదిశంకరాచార్య వైభవం" పేరుతో రథయాత్ర నిర్వహిస్తున్నట్లు బర్దిపూర్ ఆశ్రమ పీఠాధిపతి అవధూత గిరి మహారాజ్ తెలిపారు. శనివారం ఆశ్రమ ఆవరణంలో రథయాత్రకు సంబంధించిన బుక్‌లెట్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత ఏప్రిల్ 21న హైదరాబాద్ తాడ్‌బండ్ హనుమాన్ దేవాలయంలో మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా యాత్ర ప్రారంభమైందని, త్వరలోనే ఉమ్మడి మెదక్ జిల్లాలో ప్రవేశించనున్నట్లు చెప్పారు. ప్రతి గ్రామంలో ధర్మం, దేవాలయాలు, భారతీయ సంస్కృతి-సంప్రదాయాల పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించడమే ఈ రథయాత్ర ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ధర్మం అనేది కేవలం ఆచారాలు, సంప్రదాయాలకే పరిమితం కాకుండా సత్యం, అహింస, దయ, సేవ, న్యాయం వంటి మానవీయ విలువలను ఆచరించే జీవన విధానమని అవధూత గిరి మహారాజ్ అన్నారు. సమాజంలో నైతిక విలువలు, పరస్పర గౌరవం పెంపొందించడంలో ధర్మం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. అలాగే ఆదిశంకరాచార్యుల బోధనలు భారతీయ ఆధ్యాత్మిక వారసత్వాన్ని భావితరాలకు చేరవేయడంలో ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉన్నాయని తెలిపారు. ఆదిశంకరాచార్యుల విగ్రహాల ఏర్పాటుకు సంబంధించిన కార్యక్రమాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ వేదభారతి వ్యవస్థాపకులు డాక్టర్ రేమెళ్ల అవధానులు, ఆధ్యాత్మికవేత్త ప్రసాద్, ఆనందగిరి మాత, నందినిగిరి మాత, వైదిక పాఠశాల విద్యార్థులు, భక్తులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

**- హుగ్గెల్లి గ్రామ సర్పంచ్**

**- హుగ్గెల్లిలో ఘనంగా ప్రజా పాలన**

**- ప్రగతి ప్రణాళిక గ్రామ సభ**



జహీరాబాద్ జూన్ 6 (విజన్ ఆంధ్ర) : ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామాల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా జహీరాబాద్ మండలంలోని హుగ్గెల్లి గ్రామంలో శనివారం గ్రామ సభ ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ విమల శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఎంపీడీవో మహేందర్ రెడ్డి, డీఎస్పీ సైదా, ఎస్ఐ కాశీనాథ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అన్ని శాఖల సమన్వయంతో ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. గ్రామ సభలు ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఉత్తమ వేదికలని పేర్కొన్నారు. విద్య, వైద్యం, పారిశుద్ధ్యం వంటి రంగాల్లో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని వారు సూచించారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అంటువ్యాధుల నివారణ కోసం ప్రతి కుటుంబం తడి, పొడి చెత్తను వేరువేరుగా సేకరించాలని, గ్రామాల్లో సాలిడ్ అండ్ లిక్విడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌ను సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. అలాగే రైతులకు పంట మార్పిడి విధానాలు, శాస్త్రీయ సాగు పద్ధతులపై అవగాహన కల్పించారు. బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న నాణ్యమైన విద్య, డిజిటల్ తరగతులు, మధ్యాహ్న భోజన పథకం వంటి సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. ఓటరు జాబితా సవరణలో అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేర్లు నమోదు చేసుకోవాలని, మహిళల భద్రత కోసం ఏర్పాటు చేసిన షీ టీమ్స్ సేవలను అవసరమైన సమయంలో వినియోగించుకోవాలని డీఎస్పీ సైదా తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లింగంపల్లిలో ప్రత్యేక గ్రామసభ నిర్వహణ

**- గ్రామాభివృద్ధి, పారిశుధ్యం,**

**- ప్రజా సమస్యల పరిష్కారంపై విస్తృత చర్చ**



చౌటకూర్ జూన్ 06 (విజన్ ఆంధ్ర):- మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో ప్రత్యేక గ్రామసభను ఘనంగా నిర్వహించారు. గ్రామాభివృద్ధి, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, విద్య, అంగన్వాడీ సేవలు, గ్రామ భద్రత, ప్రజా సమస్యల పరిష్కారం వంటి పలు కీలక అంశాలపై గ్రామసభలో విస్తృతంగా చర్చించారు. గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని సభలో నాయకులు, అధికారులు సూచించారు.

ఈ ప్రత్యేక గ్రామసభలో గ్రామ సర్పంచ్ బి. రాజు అధ్యక్షత వహించగా, ఉప సర్పంచ్ ఎం. మహేందర్, పంచాయతీ కార్యదర్శి సులామతి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు సిహెచ్. ప్రభాకర్ రెడ్డి, అంగన్వాడీ టీచర్ మంజుల, పాఠశాల హెచ్ఎం ప్రవీణ్, మిషన్ భగీరథ వాటర్ లైన్మెన్ నర్సింలు, పుల్కల్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

అలాగే వార్డు సభ్యులు టి. సంధ్య, కే. సుకన్య, బి. శారద, ఎల్. అనిల్, బి. ప్రవీణ్, బి. లావణ్యతో పాటు గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై తమ అభిప్రాయాలు, సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు.

గ్రామంలో పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరచడం, ప్రతి ఇంటి వద్ద తడి-పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం, పరిశుభ్రమైన వాతావరణాన్ని కాపాడడం, తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయాలు లేకుండా చర్యలు చేపట్టడం, విద్యా ప్రమాణాల పెంపు, అంగన్వాడీ సేవల బలోపేతం వంటి అంశాలపై గ్రామసభలో చర్చ జరిగింది.

ప్రజల సమస్యలను నేరుగా విని వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ పంచాయతీ ప్రతినిధులు, అధికారులు హామీ ఇచ్చారు. గ్రామాభివృద్ధికి ప్రజల సహకారం అవసరమని, ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని గ్రామసభలో పిలుపునిచ్చారు.

లింగంపల్లి గ్రామంలో నిర్వహించిన ఈ ప్రత్యేక గ్రామసభ గ్రామాభివృద్ధి దిశగా ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి పనిచేయాలనే సంకల్పాన్ని మరింత బలపరిచిందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

## విద్యుత్ సమస్యను పరిష్కరించిన సర్పంచ్



లింగాల గణపురం మే 6 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల ఘుపూర్ మండలం నెల్లుట్ల గ్రామంలో 3,4 వార్డ్‌లో విద్యుత్ అతరాయము కావడం వల్లన సర్పంచ్ నర్సింగ రామకృష్ణ ప్రతేక్య చర్య తీసుకోని విద్యుత్ AE గారితో మాట్లాడి పాత ట్రాన్స్ఫార్మర్ 63kV వున్నందని 100ఎజ ట్రాన్స్ఫార్మర్ మార్చిన్నారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్,విద్యుత్ నావీ రంజిత్,విజయ్ కుమార్ గౌడ్, కాటర్ చంద్రం, వార్డ్ మెంబర్స్ వేల్పుల శోభారాణి,జిల్లా కమిటీ మెంబర్ దామెర నాగరాజు SC సెల్ అధ్యక్షులు నర్సింగ రమేష్, స్టాండింగ్ కమిటీ అధ్యక్షులు గుర్రం బాలరాజు గౌడ్, జెగ్గం ఆనంద్,మారబోయిన ఉపలయ్య,శివాత్రతి వెంకటేష్, మాదారబోయిన రాజు, గౌరిగే మల్లయ్య,ద్యావరా నరేష్,జిగురు ఉప్పలయ్య,యాదవ రెడ్డి,ఆకిటి అనిల్, తదితరులు పాల్గొన్నారు

## గ్రామ సమస్యలను పరిష్కరించడానికే గ్రామసభ

### జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు

జన్నారం, జూన్ 06 (విజన్ ఆంధ్ర) : గ్రామంలోని సమస్యలను పరిష్కరించడానికే గ్రామసభ నిర్వహి స్తున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర రావు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా చేపడుతున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం రోజున జన్నారం మండలంలోని చింతగూడ గ్రామంలో సర్పంచ్ సూ తరి సుమలత వినయ్ ఆధ్వర్యంలో గ్రామసభ ఏ ర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు హాజ రై ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఉన్న వివిధ స మస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించడానికే గ్రామ సభ ఏర్పాటు చేశామన్నారు. గ్రామంలోని స మస్యలను ప్రజల నుండి ఆయన అడిగి తెలుసు కున్నారు. వివిధ శాఖల అధికారులతో చర్చించి వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవా లని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో పిఏ సి ఎస్ చైర్మన్ నాసాని రాజన్న, ఉప సర్పం చ్ కావ్య, పంచాయతీ కార్యదర్శి రాజన్న, స్పెషల్ ఆఫీసర్ నందన్ వర్మ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





## సాహసోపేతంగా సహాయక చర్యలు చేపట్టిన మర్పల్లి ఎస్సై అబ్దుల్ రావుఫ్

### - సమయస్ఫూర్తితో నలుగురి ప్రాణాలు కాపాడిన పోలీసు అధికారి

మర్పల్లి, జూన్ 6 (విజన్ ఆంధ్ర): మర్పల్లి మండల కేంద్రంలోని శనివారం ఎస్సీ కార్పొరేషన్ దుకాణాల సముదాయంలో ఖాన్ హోటల్ భవనం స్లాబ్ పైకప్పు కూలిన ఘటనలో మర్పల్లి ఎస్సై అబ్దుల్ రావుఫ్ చూపిన సమయస్ఫూర్తి, ధైర్యసాహసాలు పలువురి ప్రశంసలు అందుకుంటున్నాయి. శిథిలాల కింద చిక్కుకున్న బాధితులను రక్షించే క్రమంలో ఆయన స్వయంగా సహాయక చర్యలను పర్యవేక్షించి, ప్రాణ నష్టం జరగకుండా కీలక పాత్ర పోషించారు. ఘటన సమాచారం అందుకున్న వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్సై అబ్దుల్ రావుఫ్ పరిస్థితిని అంచనా వేసి సహాయక చర్యలను వేగవంతం చేశారు. జేసీబీ, హిటాచి యంత్రాల ఆపరేటర్లకు అవసరమైన సూచనలు ఇస్తూ శిథిలాలను జాగ్రత్తగా తొలగించేలా మార్గనిర్దేశం చేశారు. బాధితులకు ఎలాంటి అదనపు ప్రమాదం జరగకుండా అత్యంత అప్రమత్తంగా చర్యలు చేపట్టారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని బయటకు తీసిన వెంటనే అంబులెన్స్‌లోకి తరలించి ఆక్సిజన్ అందించే విధంగా ఏర్పాట్లు చేశారు. వెంటనే వైద్య సేవలు అందించడంతో బాధితులు ప్రాణాపాయం నుంచి బయటపడినట్లు వైద్యులు తెలిపారు.

ప్రమాద సమయంలో ఎస్సై అబ్దుల్ రావుఫ్ చూపిన నాయకత్వం, చొరవ, సమయస్ఫూర్తి వల్లే బాధితులను సురక్షితంగా రక్షించగలిగామని స్థానికులు పేర్కొన్నారు. ఆయన ేస ఎా బ,ా ఎా న్ి, కర్తవ్యనిర్వహణను ప్రజలు అభినందిస్తూ ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రజల ప్రాణాలను కాపాడడంలో ఎల్లప్పుడూ ముందుండే పోలీసు శాఖకు ఎస్సై అబ్దుల్ రావుఫ్ మరోసారి ఆదర్శంగా నిలిచారని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.



# మహిళల భద్రత కోసమే షీ టీం

### - మంచిర్యాల డిసిపి ఎగ్గడి భాస్కర్

లక్సెట్టిపేట జూన్ 06,(విజన్ ఆంధ్ర ) మహిళల భద్రత కోసమే పోలీస్ శాఖ షీ టీం ను ఏర్పాటు చేయడం జరిగిందని మంచిర్యాల డిసిపి భాస్కర్ అన్నారు. పట్టణంలోని ఎల్ కె గార్డెన్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన గ్రామసభ( వార్డు సభ) లో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ.. మహిళలను ఆకతాయిలు వేధించినట్లయితే వెంటనే 100 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. ఫోన్ చేసిన క్షణాల్లో పోలీసులు అక్కడ చేరుకుంటారని ఫోన్ చేసిన వారి వివరాలు బయటకు రాకుండా గోప్యంగా ఉంచుతారన్నారు. ఇటీవల గంజాయితో యువత చెడిపోతుందని మన ప్రాంతంలో ఇప్పటికే గంజాయి సేకరించిన విక్రయించిన వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని, గ్రామాల్లో ఎవరైనా గంజాయి తాగినట్లు కానీ విక్రయించినట్లు అనుమానం వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. గంజాయి మత్తులో యువత చెడిపోవడం కాకుండా వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, వాళ్ళ జీవితాలను బాగు చేసే వాళ్ళం కావాలంటే తప్పకుండా పోలీసులకు సమాచారం



ఇవ్వాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు చాలా ఇబ్బందులు పడతామని వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ రూల్స్ కూడా తప్పకుండా పాటించాలన్నారు. గ్రామ సభకు హాజరైన డీసీపీ ఎగ్గడి భాస్కర్ ను మున్సిపల్ చైర్ పర్సన్ దొంత అంజలి నరసయ్య,కమిషనర్ విజయ్ కుమార్ తో పాటు వార్డు కౌన్సిలర్లు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దిలీప్ కుమార్ లక్షట్టిపేట ఎస్సై గోపతి సురేష్. షీ టీం ఎస్సై హైమ ఏవో శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## క్రై సంస్థ ఆధ్వర్యంలో

# ప్రపంచ పర్యావరణ దినోత్సవ అవగాహన కార్యక్రమాలు

బోనకల్: జూన్ 5 (విజన్ ఆంధ్ర) : ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని క్రై (చైల్డ్ రైట్స్ అండ్ యు) సంస్థ ఆధ్వర్యంలో శనివారం బోనకల్ మండలంలో 5 మరియు 6 వ తేదీలలో రెండు రోజుల అవగాహన కార్యక్రమాలలో భాగంగా మొదటి రోజు రావినూతల గ్రామ పంచాయతీలో జరిగిన మొక్కలు నాటే కార్యక్రమాలలో గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రభుత్వ సంస్థల అధికారులు, వార్డ్ మెంబర్స్, గ్రామ ప్రజలతో పాటు క్రై సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. రెండో రోజు చిన్నబీరవల్లి గ్రామ పంచాయతీలో యుక్త వయస్సు బాల బాలికల సంఘ సభ్యులతో పర్యావరణ దినోత్సవం గురించి అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. వీటిలో భాగంగా పర్యావరణం దెబ్బతినటానికి ఎలాంటి కారణాలు దోహదపడుతున్నాయి మరియు వాటిని నిరోధించడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి అనగా మొక్కల పెంపకం, నాటిన మొక్కలను సంరక్షించడం, విద్యుత్తును ఆదా చేయడం, నీటి వృధాను అరికట్టడం, ప్లాస్టిక్ ను వాడకలో లేకుండా చేయడం మొదలగు పరిష్కారాలను పిల్లలచేత మాట్లాడించి వారిలో అవగాహన కల్పించారు.



తర్వాత పిల్లల చేత మై డ్రీమ్ గ్రీన్ విలేజ్ అనే కాన్సెప్ట్ తో డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. దీనివలన పిల్లల్లో పర్యావరణ సంరక్షణకు చేపట్టవలసిన వివిధ మార్గాల గురించి వారిలో సృజనాత్మకత కలిగించారు. అదేవిధంగా పర్యావరణ పరిరక్షణ కోసం పాటుపడతామని పిల్లలందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో క్రై సంస్థ బాధ్యులు టీ నర్సమ్మ, రావినూతల అంగన్వాడీ టీచర్స్, ఆశా వర్కర్స్, చిన్నబీరవల్లి అంగన్వాడీ టీచర్ మరియమ్మ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# వానాకాలం పంటల సాగుపై రైతులకు అవగాహన...

**పంట అవశేషాలు కాల్చొద్దు.. భూసారం పెంచండి**

**హుస్నాబాద్ వ్యవసాయ అధికారి పూజ**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జూన్ 6 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలంలోని మహమ్మదాపూర్, జిల్లెల్లగడ్డ, పొట్లపల్లి, మాలపల్లి, బంజరుపల్లి గ్రామాల్లో ప్రభుత్వం ఆదేశాల మేరకు నిర్వహించిన ప్రత్యేక గ్రామసభల్లో రైతులకు వానాకాలం పంటల సాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి వేల్పుల పూజ మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో నేలలో తగిన తేమ శాతం ఉన్నప్పుడే రైతులు విత్తనాలు విత్తుకోవాలని సూచించారు. వానాకాలానికి అనువైన విత్తనాల ఎంపిక, విత్తనాల కొనుగోలు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమగ్ర ఎరువుల యాజమాన్యం, ఆరుతడి పంటల సాగు విధానాలపై వివరించారు. మార్కెట్లో డిమాండ్ ఉన్న సన్న రకం వరి విత్తనాలను ఎంచుకోవాలని సూచించిన ఆమె, పంట అవశేషాలను ఎట్టి పరిస్థితుల్లోనూ కాల్చవద్దని హెచ్చరించారు. అవశేషాలను భూమిలోనే కలియదున్నడం వల్ల నేలలో కర్బన శాతం పెరిగి భూసారం మెరుగుపడుతుందని తెలిపారు. అదేవిధంగా మండలంలో ప్రస్తుతం జనుము, జీలుగ విత్తనాలు 50 శాతం సబ్సిడీపై రైతులకు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, ఏఈవోలు స్వామి, విజయ్‌తో పాటు రైతులు పాల్గొన్నారు.

**చొప్పకట్లపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సమావేశం..**

**సర్పంచ్ కాటేపల్లి అశ్విని మరియు ఉప సర్పంచ్ పల్లా కొండలరావు అధ్యక్షతన నిర్వహించిన ప్రత్యేక గ్రామసభ**

బోనకల్ జూన్ 06 (విజన్ ఆంధ్ర) : బోనకల్ మండల పరిధిలో ఉన్న చొప్పకట్లపాలెం గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ అధ్యక్షతన శనివారం నాడు గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్ కోటేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మరి ఉప సర్పంచ్ మాట్లాడుతూ చెత్త నిర్వహణ ఇంటి చెత్తను 4 రకాలుగా వేరు చేసి ఇవ్వడం, రీసైక్లింగ్ మరియు కంపోస్ట్ తయారీపై అవగాహన కల్పించారు. వార్షాకాలం సన్నద్ధత: డ్రైనేజీల శుభ్రత, రోడ్ల మరమ్మతులు మరియు నీరు నిల్వ కాకుండా తీసుకునే చర్యల గురించి వివరించారు. తాగునీటి సరఫరా: ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు అందించడం మరియు నీటి నాణ్యత పరీక్షలపై చర్చించారు మొక్కల పెంపకం: గ్రామంలో విస్తృతంగా మొక్కలు నాటి వాటి సంరక్షణపై దృష్టి పెట్టాలని సూచించారు. గ్రామ అభివృద్ధి పరిశుభ్రత, ప్రజల భద్రత కోసం గ్రామస్థులందరూ పంచాయతీకి సహకరించాలని కోరారు.

ప్రభుత్వ విద్య బలోపేతానికి ప్రత్యేక సమావేశం

గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను, ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని గ్రామ సభ ఏకగ్రీవంగా తీర్మానం చేయడం విశేషం. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉండే సామాజిక స్పృహ, సమస్యలు ఋుూదుర్కొన్నే ధైర్యం ప్రయివేట్ విద్యార్థులకు ఉండదని ఉప సర్పంచ్ పల్లా కొండలరావు అన్నారు. సర్పంచ్ కాటేపల్లి అశ్విని, వార్డు సభ్యులు దారగాని నారాయణ, కొండేటి అప్పారావులు మాట్లాడుతూ చొప్పకట్లపాలెంలో ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని సూచించగా గ్రామ సభ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పల్లా కొండలరావు, గ్రామ సెక్రెటరీ శివశంకర్, వార్డ్ మెంబర్స్, వివిధ శాఖల అధికారులు, మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# వెడ్డింగ్ ఫోటోగ్రఫీ, ఏఐ వర్క్‌షాప్‌నకు ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

- సాంకేతిక మార్పులకు అనుగుణంగా నైపుణ్యం పెంచుకోవాలి
- గజ్వేల్ మండల ఫోటోగ్రాఫర్ల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహణ
- హైదరాబాద్‌లో కలిసి ఆహ్వానించిన నిర్వాహక కమిటీ



గజ్వేల్, 06 జూన్ 2026 (విజన్ ఆంధ్ర) :: సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం ఫోటోగ్రాఫర్ల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రోజున ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న 'వెడ్డింగ్ ఫోటోగ్రఫీ & ఏఐ వర్క్‌షాప్'కు ముఖ్య అతిథిగా హాజరుకావాల్సిందిగా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డిని నిర్వాహకులు ఆహ్వానించారు. హైదరాబాద్ ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లోని ఆయన నివాసంలో మండల ఫోటోగ్రాఫర్ల సంఘం అధ్యక్షుడు బొల్లిబత్తుల నాగరాజు నేతృత్వంలో కమిటీ శనివారం నర్సారెడ్డిని కలిసి ఆహ్వాన పోస్టర్ ను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మాట్లాడుతూ సాంకేతిక రంగంలో వస్తున్న వేగవంతమైన మార్పులకు అనుగుణంగా ఫోటోగ్రాఫర్లు తమ నైపుణ్యాలను నిరంతరం పెంచుకోవాలని సూచించారు. సరికొత్త టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి అంశాలపై అవగాహన పెంచుకోవడం ద్వారా వృత్తిలో మరింత రాణించేందుకు ఈ వర్క్‌షాప్ ఒక అద్భుతమైన అవకాశమని కొనియాడారు. ఈ వినూత్న కార్యక్రమానికి తనను ఆహ్వానించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా, ఫోటోగ్రాఫర్ల సంఘ భవన నిర్మాణానికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మండల ఫోటోగ్రాఫర్స్ సంఘం ఉపాధ్యక్షుడు సురేష్, ప్రధాన కార్యదర్శి 'ఇండియన్ మిక్సింగ్' శ్రీను, కోశాధికారి అల్వాల యాదగిరి, సహాయ కార్యదర్శి బండారి మహేందర్‌తో పాటు మండల కమిటీ నిర్వాహకులు, సీనియర్ ఫోటోగ్రాఫర్లు, సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి: గజ్వేల్ సిఐ రవికుమార్

- గజ్వేల్‌లో ఘనంగా ముగిసిన జిల్లా స్థాయి చెస్ టోర్నమెంట్
- విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన ముఖ్య అతిథులు



గజ్వేల్, 06 జూన్ 2026 (విజన్ ఆంధ్ర) : విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా, చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని గజ్వేల్ సిఐ రవికుమార్ పిలుపునిచ్చారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని ఒక ప్రైవేట్ పాఠశాలలో, సిద్దిపేట జిల్లా చెస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ శ్రీధర్, పిడి ఎలియాస్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన చెస్ టోర్నమెంట్ శనివారం ఘనంగా ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి గజ్వేల్ సిఐ రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరై, విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సిఐ రవికుమార్ మాట్లాడుతూ చదరంగం (చెస్) క్రీడ విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మక శక్తిని, ఆలోచనా సామర్థ్యాన్ని పెంపొందిస్తుంది. ఇది మానసిక ప్రశాంతతకు ఎంతో దోహదపడుతుంది. విద్యార్థులు జీవితంలో ఒక నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఇంతటి చక్కని టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించిన చెస్ అసోసియేషన్ నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి ఒక్కరూ ఏదో ఒక క్రీడను అలవాటు చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులతో పాటు సత్యం, శ్రీనివాస్ రెడ్డి, నగేష్, రాజ్ కుమార్, మహిపాల్ రెడ్డి, చెస్ కోచ్ శివ, వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి, సైబర్ నేరాలపై అవగాహన

**ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి: ఏసీపీ కిరణ్‌కుమార్**



బెల్లంపల్లి, జూన్ 4 విజన్ ఆంధ్ర : ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక–99 రోజుల కార్యక్రమంలో భాగంగా బెల్లంపల్లి 1 టౌన్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో 29వ వార్డు పోస్ట్ ఆఫీస్ బస్తీలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏసీపీ వి. కిరణ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి వంటి మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తు, ఆరోగ్యం, కుటుంబ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ నేరాల నేపథ్యంలో ఓటీపీ మోసాలు, ఫేక్ ఇన్వెస్ట్‌మెంట్ స్కీములు, సోషల్ మీడియా మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అనుమానాస్పద కాల్స్, మెసేజ్‌లు, లింక్‌లకు స్పందించవద్దని, మోసాలకు గురైతే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

ఎస్‌హెచ్‌ఓ కె. శ్రీనివాసరావు మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు. అనుమానాస్పద వ్యక్తులు, కార్యకలాపాల గురించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువు, క్రీడలు, ఉపాధిపై దృష్టి సారించాలని తెలిపారు. మైనర్లు వాహనాలు నడపరాదని, హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. మహిళలు, చిన్నారులు ఎలాంటి వేధింపులు ఎదురైనా నిర్భయంగా పోలీసులను ఆశ్రయించాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్‌హెచ్‌ఓ వేణుగోపాల్, హెడ్ కానిస్టేబుల్ స్వప్న, కానిస్టేబుల్ గణేష్, వార్డు కౌన్సిలర్ పున్నం చంద్, మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజలు, యువత, మహిళలు పాల్గొన్నారు.